THE ANDHRA PATRIKA-MADRAS.

ఆంధ్రగ్రంథమాల పుస్తకములు

శ్రీ భగవద్గీత—కా॥ నాగేశ్వరరావుగారు	4—0—0
ఆంధ్ర జాన్మాయ శుద్ధి—కా॥ నాగేశ్వరరావుగారు	2—0—0
సంతోష రాష్ట్ర చరిత్ర—వా॥ సోమనాథయ్యగారు	5—0—0
భగవద్గీత (సంస్కృతము)—శ్రీ రాజారావుగారి వ్యాఖ్యా సముతో 1-వ సంపుటమును త్రిపాటి ఉన్నది. సంపుటము 1-కి	1—8—0
తెలియరాని భూమి లోతు—టి. శివశంకరంగారు	1—0—0
(శ్రీకృష్ణుడు నాటకము)—వా॥ పిచ్చిరెడ్డిగారు (Old copy)	1—0—0

ఆంధ్రపత్రిక

క్వినైనవల విజయము 0—8—0
నిర్భయ భారతము—కుం॥ కంకలశర్మగారు 0—8—0
కూలకోటారము—(ప్ర) శేషాద్రి శర్మగారు 0—4—0
గూడన స్వత్వములు—ఫ్రాయిడ్ ఫెయిన్ 0—4—0
మహాభారతము (ఉద్యోగపర్వం) 1—0—0
ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.
(రైల్వే పార్శలుగా పంపవలసినచో దగ్గర రైల్వేస్టేషను తెలుపవలయును.)
మానేజరు, ఆంధ్రగ్రంథమాల
7, తంబుచెట్టి వీధి — ఫ. జి. మద్రాసు.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 15 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 16—4—1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

భూమి సమస్యాపరిష్కారానికి అవసరమైతే భావే సత్యాగ్రహం

కమ్యూనిస్టులపై ఆంక్షరద్దుకు హైద్రాబాద్ ప్రభుత్వాలోచన

['ఆంధ్రపత్రి' విలేఖరి]

హైదరాబాదు, ఏప్రిల్ 14 సంస్థాన కమ్యూనిస్టు పార్టీపైన, ఆంధ్ర మహాసభపైన మూడున్నర సంవత్సరాలుగా అమలవుతున్న ఆంక్షను రద్దుచేసే విషయం ప్రస్తుతం సంస్థాన ప్రభుత్వమూ, భారత ప్రభుత్వమూ కూడా సమాలోచిస్తున్నట్లు యీవాళ యిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

హైద్రాబాదు అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు వి. డి. దేశపాండే గారూ, కమ్యూనిస్టు నాయకుడు రావి నారాయణరెడ్డిగారు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారిని, ఆయన దిల్లీ వెళ్లిపోయేముందు కలుసుకొని, యీ విషయం ఆయనతో చర్చించినట్లు కూడా తెలియవచ్చింది.

ప్రస్తుతం దిల్లీలోఉన్న ముఖ్యమంత్రి, హోం మంత్రులుకూడా యీ విషయమై సంస్థాన మంత్రివర్గంలో సమాలోచనలుచేస్తారు. రెండువారి త్వరలోనే ఈ విషయమై ఒక నిర్ణయం చేయబడుతుంది.

కాశ్మీర్ ఆర్థికవ్యవహారాలపై భారతప్రభుత్వానికి అధికారం

దఖలు పరచడానికి త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 భారతప్రభుత్వానికి కాశ్మీరు ఆర్థిక వ్యవహారాలమీదకూడా అధికారం దఖలుపరచడానికి కాశ్మీరు రాజ్యాంగపరిషత్తు నిర్ణయించవచ్చునని తెలుస్తున్నది.

కాశ్మీరులో, కాశ్మీరు ఆర్థిక వ్యవస్థను ఇండియా ఆర్థిక వ్యవస్థతో అనుసంధానపడంవల్ల కాశ్మీరుకు ఏటా సుమారు 1.25 కోట్ల రూ. నష్టం రాగలదనీ, తాము పన్నులు పెంచి ఈ నష్టాన్ని భర్తీచేసుకోవలసిరావరకూ భారతప్రభుత్వమే ఈ లోటును పూరిస్తూ వుండాలనీ రాజ్యాంగ పరిషత్తువారు కోరుతున్నట్లు తెలుస్తున్నది.

అధికారప్రదానం విషయమై రాజ్యాంగపరిషత్తు కమిటీ నివేదిక తయారైంది. ఇండియాతో తాము పెట్టుకొనే ఆర్థిక సంబంధాలు కాశ్మీర్ అంతరంగిక స్వాతంత్ర్యానికి భంగం కలిగించేవిగా వుండకూడదని రాజ్యాంగపరిషత్తు వారు అభిప్రాయపడుతున్నారు. కాశ్మీర్ ప్రత్యేక సమస్యలను దృష్టిలో వుంచుకొని ఈ నివేదికను ఇప్పుడు పునః పరిశీలించటం జరుగుతున్నది.

రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు జి. ఎమ్. సాదిక్ ఈ వేళ యిక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, కాశ్మీర్ నూతన రాజ్యాంగం 1952 వ సంవత్సరాంతానికల్లా తయారు కాగలదని చెప్పారు.

"మాకూ రాజ్యాంగంలో ఆర్థిక విషయాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది. ప్రజలయొక్క రాజకీయ హక్కుల గురించిన్నీ ప్రజాస్వామ్యం గురించిన్నీ రాజ్యాంగంలో ఉదాత్తమైన సూత్రాలు ఎన్నైనా పొందుపరచవచ్చు. కాని సమాజంలోవున్న ఆర్థిక తారతమ్యాలను తొలగించని పక్షంలో ఆ సూత్రాలవల్ల ప్రజలకు కించిత్తుకూడా ప్రయోజనం వుండదు. అందుకని రాజ్యాంగంలో ఇలాంటి విషయాల గురించిన ప్రస్తావన వీలైనంతి తగ్గించి ఆర్థిక విషయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని మేము ఉద్దేశిస్తున్నాము.

అధికార ప్రదానాన్ని పరిషత్తు ఆమోదించడంతో పరిషత్తుపని పూర్తి అవుతుంది. ఈవిషయాన్ని గురించి జనవాక్య నిర్ధారణ జరపటము జరపకపోవటమూ అనేప్రశ్న అప్రస్తుతం. మాకు అది అనవసరం.

కాశ్మీర్ ఈ క్రిందజెప్పిన మూడు మార్గాలలో ఏదోఒక మార్గాన్ని అవలంబించాలి; స్వతంత్రంగా మారటం, ఇండియాతో కలవటం, లేదా పాకిస్తానులో చేరటం. ప్రస్తుత పరిస్థితిలో కాశ్మీర్ స్వతంత్రంగా వుండటం అసాధ్యం. కాశ్మీర్ ప్రజలకే కేమంకాదు. పోతే, పాకిస్తాన్‌లో చేరితే దాదాపు అంటే, పాకిస్తాన్ ప్రజాస్వామ్యానికి జడబారిపోయి లేయాలైనది. కాశ్మీర్ కార్యక్రమాన్ని పాకిస్తాన్ ఆదినుంచీకూడా వ్యతిరేకిస్తూనే వస్తోంది. అట్టి పాకిస్తాన్‌తో కాశ్మీర్‌కు పొత్తు కుదరటం అసంభవం ఇక ఇండియా వున్నదంటే, అక్కడి కాంగ్రెసువంటి ప్రజాస్వామికపక్షాలకేకం ప్రాబల్యం హెచ్చించి వుంటమే కాక అటు కాశ్మీర్ పట్ల పైత్రిపాటిస్తున్నాయి ఇందులోనూ చేరినట్లయితే స్వకాశ్మీర్ ఉద్యమం సఫలం అయే అవకాశం వుంది." అని ఆయన నొక్కి చెప్పారు.

టునీషియా విషయమై ఫ్రాన్సుపై ఆసియా, అరబ్ రాజ్యాలఫిర్యాదు

చర్చించడానికి భద్రతామండలి నిరాకరణ

సమితికేంద్ర కార్యాలయం (న్యూయార్కు), ఏప్రిల్ 14: ట్యునీషియాలో ఫ్రెంచి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై ఆసియా అరబ్ రాజ్యాలు దేనిన ఫిర్యాదును చర్చించడానికి భద్రతామండలి నేటి కార్యక్రమాన్ని నిరాకరించినది.

ఫ్రాన్సు, ట్యునీషియాల మధ్యవివాదాన్ని ఎజెండాలో చేర్చి, ఇప్పటికిమట్టుకు ఎట్టి చర్యలూ జరపకుండా ఉండాలంటూ చిలీ ప్రతిపాదించిన తీర్మానాన్ని మండలి నిరాకరించినది. జాతీయ వాదమైనా, సోవియెట్ యూనియన్, బ్రాజిల్, చిలీ, పాకిస్తాన్‌లు ఆ తీర్మానానికి అనుకూలంగాను, బ్రిటన్, ఫ్రాన్సు దేశాలు ప్రతికూలంగాను ఓటు చెసినవి అమెరికా, గ్రీసు, టర్కీ, నెదర్లాండ్సు తటస్థంగా ఉన్నవి ఏడు సభ్యదేశాలు బలపరిస్తే తప్ప ఏవిషయాన్నీ ఎజెండాలో చేర్చడానికి వీలులేదు.

అంతేకుండగు ఫ్రెంచి ప్రతినిధి ఆగోపణలకు సమాధానమిచ్చే నిమిత్తం పది ఆసియా అరబ్ రాజ్యాలు మండలి సమావేశంలో పాల్గొనడానికి అవకాశం ఇమ్మని కోరుతూ పాకిస్తాన్ ప్రతిపాదించిన తీర్మానం కూడా వీగిపోయినది ఆ తీర్మానంపై ఓటింగు కూడా పై విధంగానే (చిలీ తీర్మానం విషయంలో వలెనే) ఉన్నది.

పాకిస్తాన్ ప్రతినిధి ప్రొఫెసర్ అహ్మద్ బొఖారీ తన తీర్మానం ప్రవేశపెట్టుతూ ఇలా చెప్పారు:

"క్రిందటి మండలి సమావేశంలో ఫ్రెంచి ప్రతినిధి ఆసియా అరబ్ రాజ్యాలకు అవమాన కరమైన ప్రకటనలు చేశారు. ఆ ప్రకటనల వల్ల ఆసియా అరబ్ రాజ్యాల ప్రతినిధుల నిజాయతీ కూడా శంకింపబడవచ్చు. అందువల్ల తమ చిత్తశుద్ధి సమర్థించుకోవడానికి ఆసియా, అరబ్ రాజ్యాల ప్రతినిధులకు అవకాశం ఇవ్వాలి"

చిలీప్రతినిధి తన తీర్మానం ప్రతిపాదించే సందర్భంలో ఇలా ఉద్బోధించారు:—

"అన్ని ప్రపంచ దేశాలకు సమానమైన హక్కులు ఇవ్వడమూ, అన్ని విషయాలపై యథేచ్ఛగా చర్చించే అవకాశం కల్పించడమూ సమితి ప్రాథమిక సూత్రాలు. ఈ సిద్ధాంతాలను భద్రతామండలి పాటించి, చిన్న దేశాలకు కూడా పెద్ద దేశాలతో సమానమైన అవకాశాలు కల్పించాలి."

ఆసియా, అరబ్ రాజ్యాల ప్రతినిధులు ప్రసంగించడానికి అవకాశం కల్పిస్తే ట్యునీషియా సమస్యపై చర్చ జరుగుతుందనీ, అట్టి చర్చ జరగడం తమ ఇష్టంలేని కారణంచేత చిలీ, పాకిస్తానుల తీర్మానాలను ప్రతిఘటిస్తున్నామనీ బ్రిటిష్ ప్రతినిధి జాన్ కాల్విన్ చెప్పారు.

ఓటింగు జరిగిన తరువాత ట్యునీషియా విషయమై ఆసియా, అరబ్ రాజ్యాలు చేసిన ఫిర్యాదును వివరిస్తూ ప్రొఫెసర్ అహ్మద్ బొఖారీ సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. ఈ ఏడాది ప్రారంభంనుంచి ట్యునీషియాలో తీవ్రమైన కల్లోలం ఏర్పడినదనీ, ప్రజలను హింసించడము, హత్యలుకూడ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నవనీ ఆయన చెప్పారు.

పోలీసు తుపాకి కాల్పులు

ట్యూనిస్, ఏప్రిల్ 14. ట్యునీషియా నూతన ప్రధాని సాలాఎల్‌దిన్ బకూష్ గృహంవద్ద ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరిపిన జాతీయవాదులపై పోలీసులు తుపాకులు కాల్చారు. తత్ఫలితంగా ముగ్గురు జాతీయ వాదులు కన్నుమూశారు.

ఫ్రెంచి ప్రభుత్వం బలవంతంగా ట్యునీషియాలో ఏర్పరచిన ప్రభుత్వం పట్ల జాతీయవాదులు తమ నిరసన పలికిస్తున్నారు.

రాజ్యాంగ సంస్కరణలను ఫ్రెంచి ప్రభుత్వం ఆమోదించే పర్యంతం మాత్రమే తన మంత్రివర్గం అధికారంలో ఉంటుందని ప్రధాని బకూష్ ప్రకటించారు.

అనంతరం నూతన ప్రధాన్ని ఖండిస్తూ ట్యునీషియా జాతీయవాద సంఘం నియోదిస్తూర్ ఒక ప్రకటన చేసింది.

ఆసియా అరబ్ రాజ్యాల ప్రతినిధులు శనివారంనాడు నిశ్చయించారు.

చిలీ ప్రతినిధి తన తీర్మానం ప్రతిపాదించే సందర్భంలో ఇలా ఉద్బోధించారు:—

"అన్ని ప్రపంచ దేశాలకు సమానమైన హక్కులు ఇవ్వడమూ, అన్ని విషయాలపై యథేచ్ఛగా చర్చించే అవకాశం కల్పించడమూ సమితి ప్రాథమిక సూత్రాలు. ఈ సిద్ధాంతాలను భద్రతామండలి పాటించి, చిన్న దేశాలకు కూడా పెద్ద దేశాలతో సమానమైన అవకాశాలు కల్పించాలి."

ఆసియా, అరబ్ రాజ్యాల ప్రతినిధులు ప్రసంగించడానికి అవకాశం కల్పిస్తే ట్యునీషియా సమస్యపై చర్చ జరుగుతుందనీ, అట్టి చర్చ జరగడం తమ ఇష్టంలేని కారణంచేత చిలీ, పాకిస్తానుల తీర్మానాలను ప్రతిఘటిస్తున్నామనీ బ్రిటిష్ ప్రతినిధి జాన్ కాల్విన్ చెప్పారు.

ఓటింగు జరిగిన తరువాత ట్యునీషియా విషయమై ఆసియా, అరబ్ రాజ్యాలు చేసిన ఫిర్యాదును వివరిస్తూ ప్రొఫెసర్ అహ్మద్ బొఖారీ సుదీర్ఘమైన ప్రసంగం చేశారు. ఈ ఏడాది ప్రారంభంనుంచి ట్యునీషియాలో తీవ్రమైన కల్లోలం ఏర్పడినదనీ, ప్రజలను హింసించడము, హత్యలుకూడ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నవనీ ఆయన చెప్పారు.

తాను సిద్ధంగా వున్నట్లు సర్వోదయ మహాసభలో వినోబాజీ ఉద్ఘాటన

'భూదాన యజ్ఞం' రైతుసమస్యలను పరిష్కరించగలదా అని ఆర్. కే. పాటిల్ సందేహం

సేవాపురి, ఏప్రిల్ 14 దేశంలో భూమి సమస్యను పరిష్కరించడానికి అవసరమైతే, తాను సత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి సిద్ధంగావున్నట్లు నిన్న నిర్ఘంట ప్రారంభమైన అఖిలభారత సర్వోదయ సమాజ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే ఉద్ఘోషించారు.

ఈ ఉపన్యాసంలో ఆచార్యభావే యు. పి. లో తాను ప్రారంభించిన భూదాన యజ్ఞ కార్యకలాపం ఎట్లా సాగుతున్నదీ వివరించి, నిర్మాణకార్యక్రమ కార్యకర్తలంతా తమ ముందువున్న ఈ కార్యభారాన్ని నిర్వహించడంకోసం కష్టపడి పనిచేయాలని ఉద్బోధించారు.

యు. పి. లో ఒక చేదరైతు తనకు తన తెమ్మునికి కలిపివున్న ఆరు ఎకరాలను మూడుభాగాలుగాచేసి, అందులో ఒకభాగమైన రెండు ఎకరాలను ఇంకో తెమ్మునికి ఇచ్చినట్లు తన ఈ యజ్ఞానికి ఎట్లా ఇచ్చింది ఆచార్యభావే అతి సూక్ష్మాంశాలతో వివరించారు.

ఆచార్య కృపాలానీ ఈ సభను ప్రారంభించారు సర్వోదయ కార్యకర్తలు ఎప్పుడూ దేశంకోసం, దేశ ప్రజల శ్రేయస్సుకోసం పనిచేయాలి. ప్రజలు పొందుతున్న బాధల ముఖ్యంగా గ్రామవాసోద్వేగాలను ఏ విధంగా రూపరచేయడమో ఈ కార్యకర్తలు ఆలోచించాలి. సర్వోదయ కార్యకర్తలు గాంధీ సిద్ధాంతానుగుణమైన వర్గరహిత సమాజనిర్మాణంకోసం, అహింసాత్మకంగా పనిచేయవలసివుంది. అట్టి సమాజంలో పెట్టుబడిదారీ విధానంయొక్క దోపాలుగాని, కమ్యూనిజం యొక్క దోపాలుగాని వుండవు అని ఆయన అన్నారు.

శ్రీ శంకరరావుదేవ్, బాబూ రాఘవదాస్, ప్లానింగు కమిషన్ సభ్యులు శ్రీయుతులు గుల్జారీలాల్ నందా, ఆర్. కె. పాటిల్, ఉత్తరప్రదేశ్ మంత్రులు శ్రీయుతులు సి. బి. గుప్తా, సంపూర్ణానంద్‌లు, శ్రీ బాబూ పురుషోత్తందాస్ టాండన్, ప్రభృతి నిర్మాణ కార్యక్రమ కార్యకర్తలు 2 వేలమందిదాకా ఈ సభకు హాజరైనారు.

ఇవ్వాళ్లరోజు జరిగినసమావేశంలో భూదానయజ్ఞ విధానాన్ని గూర్చి చర్చలు జరిగాయి శ్రీ ఆర్. కె. పాటిల్ ఈ చర్చను ప్రారంభిస్తూ, ఇందువల్ల భూమి పంపకం అయిచిన్నాభిన్నంగా అయిపోతుందని, అందువల్ల రైతుసమస్య తీరుతుందాలో అని తనకు అనుమానం కల్గుతున్నదని అన్నారు. శ్రీమన్ నారాయణ్ అగర్వాల్ భూమి దానయజ్ఞ విధానాన్ని శాస్త్రీయం కాదని అనడం చాలా పొరపాటైన, దేశంలో కమ్యూనిజంను అరికట్టడానికి ఈ పద్ధతికన్నా, ఉత్తమమైన పద్ధతి లేదని శ్రీ అగర్వాలా స్పష్టం చేశారు ప్లానింగుకమిషన్ వారు కుటీర పరిశ్రమలను మరిచిపోయి, భారీ ప్రాజెక్టులకుప్రాముఖ్యం ఇవ్వడాన్ని ఈయన ఖండించారు. బాబూపురుషోత్తందాస్ టాండన్, శ్రీ దీ రేన్ ముఖర్జీ, ప్రభృతులు భూమి దాన యజ్ఞ కార్యక్రమాన్ని బలపరుస్తూ మాట్లాడారు. శ్రీ ఆర్. కె. పాటిల్ చర్చలకు సమాధానం ఇస్తూ, ప్లానింగు కమిషన్ వారు చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు, పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులకు అని నిర్మాణంలో వున్నాయిగనుక ప్రాముఖ్యం ఇస్తున్నారని, వాటిని సమన్వయంగా అపేయడంవల్ల ప్రజలద్రవ్యాన్ని దుబారాచేసినట్లు అవుతుందని అన్నారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారు ఆచార్యభావేభూమి దాన యజ్ఞ కార్యక్రమాన్ని బలపరచడానికి నిశ్చయించుకున్నారు. వీరు అలహాబాగులో సమావేశమై, ఈ కార్యక్రమాన్ని కొనసాగించడంలో తాము మూడా సహాయపడగలమని, నిర్ణయిస్తూ, ఈ సహాయాన్ని గ్రహించవలసిందని ఆచార్యభావేను అడగడానికి నిశ్చయించారు.

2 సంవత్సరాలలో 25 లక్షల యకరాల దానం

బనారస్, ఏప్రిలు 14. కాశీ విద్యాపీఠం సేవాభారతియందు ఎనాం వేశమైన

(2-వ పేజీ చూడుడు)

కిలకత్తాలో ప్రచండ వాయువు

వడగండ్ల వాన

కలకత్తా, ఏప్రిలు 14: కలకత్తాలో నేటి పగలు 10 8 డిగ్రీల ఎండ వేడి ఉంది. హఠాత్తుగా నేటి సాయంత్రము ఎండవేడి 27 డిగ్రీలు తగ్గి చల్లబడింది. ప్రచండమైన గాలి గంటకు 54 మైళ్ళ వేగంతో వీచింది. దుమ్ము విమానాశ్రయంలో కంట్రోలు టవరు అనే స్తంభశిఖరంగాలికి ఎగిరిపోట్టుకు పోయింది. అనేక చెట్లు విరిగి పడిపోయినాయి కాందిశీకుల గుడిసెలు పడిపోయినాయి. పెనుగాలి వీచిన పిమ్మట పెద్ద వడగండ్లవాన కురిసింది.

రాయలసీమ క్షామం: ప్రదేశకాంగ్రెసు కృషి

ఇంతవరకు 4 వేల బస్తాల ధాన్యం వసూలైంది

యితోధిక సహాయానికి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 15: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి అల్లూరి సత్యనారాయణరాజుగారు, ప్రదేశ్ కాంగ్రెసు క్షామనివారణ సంఘం, యింతవరకూ 4 వేల బస్తాలధాన్యం వసూలు చేయగలిగిందని వెల్లడించారు.

కోస్తాఆంధ్రులు, క్షామపీడిత రాయలసీమ సోదరుల సహాయార్థం ధనధాన్యముల రూపంలో యితోధికంగా సహాయం చేయాలని, సత్యనారాయణరాజుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాంగ్రెసుసంస్థ యీ ఆపత్కాలంలో రాయలసీమ సోదరులకు చేతనైనంత సహాయం చేస్తుందని రాజుగారు హామీయిస్తున్నారు.

భారతదేశ ఆర్థికాభివృద్ధి: ఐదేళ్లగడువు

న్యూయార్కు, ఏప్రిల్ 14. "కాలంబాడా ఇండియాలోని కమ్యూనిస్టులకే అనుకూలంగా ఉన్న"దని అమెరికా ప్రభుత్వ గూఢచారి కార్యాలయంలోని దక్షిణ ఆసియాశాఖ మాజీ అధిపతి డాక్టర్ జెరోమ్ బి. కోహెన్ ప్రకటించారు.

విదేశాంగ విధాన సంఘ వివరణలో ప్రచురింపబడిన వ్యాసంలో ఆయన ఇంకా ఇలా వ్రాశారు.—

"అభివృద్ధి చెందడానికి ఇండియా చేస్తూన్నకృషికి తోడ్పడడానికి పశ్చిమరాజ్యాలకు అయిదు సంవత్సరాల వ్యవధి మాత్రమే ఉన్నది. మరుసటి ఎన్నికలలోగా భారతీయుల ఆర్థిక పరిస్థితులు అభివృద్ధి చెందకపోతే అవిశ్వాస వాపక్షాలు ఐక్యమై కాంగ్రెసుపార్టిని ఓడించిఅధికారంలోనికి రాగలవు."

మే 3 వ తేదీన రాష్ట్ర కొత్తశాసన సభల సమావేశం ప్రారంభం

ప్రభుత్వ విధానాన్ని 6 వ తేదీన వివరిస్తూ గవర్నరు ప్రసంగం

మద్రాసు, ఏప్రిలు 15: మద్రాసు శాసనసభ మొదటి సమావేశం మే 3 వ తేదీన జరుగును. ఇది వారం రోజుల పాటు జరుగునని తెలియుచున్నది. 3, 5 తేదీలలో కొత్తసభ్యులు ప్రమాణస్వీకారం తీసుకుంటారు. 6 వ తేదీన స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ల ఎన్నిక జరుగును.

ఆరోజునే గవర్నరు ప్రభుత్వ విధానాన్ని సూచిస్తూ కౌన్సిల్, ఎసెంబ్లీ సమావేశంలో ఉపన్యసిస్తారు దానిపై 10 వ తేదీ వరకూ చర్చ జరుగుతుంది.

కౌన్సిలు 5 వ తేదీన సమావేశమవుతుంది ఆరోజునే సభ్యుల ప్రమాణ స్వీకారం తీసుకుంటారు. 6 వ తారీఖున అధ్యక్షు, ఉపాధ్యక్షుల ఎన్నికలు జరుగుతున్నవి.

ఈజిప్టులో ఎన్నికల వాయిదాకు నిర్ణయం

వఫద్ పార్టీ ప్రముఖుని విమర్శ

కైరో, ఏప్రిల్ 14. ఈజిప్టుప్రధాన మంత్రి హిలాలీ పాషా వద్దనుంచి ఈజిప్టుకు సంక్షేమం తీసుకొనివెళుతున్న అమీర్ పాషా ఈపు అపరాధాన్నివిక్లాలండన్ చేగుకోగలడనీ, బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ ఈజిప్టన్ రాయబారికి బుధవారంనాడు దర్శనం ఇవ్వగలడనీ తెలుస్తున్నది.

ఈజిప్టన్ ప్రభుత్వం జనరలు ఎన్నికలను వాయిదావెయ్యటం రాజ్యాంగ సూత్రాలకు ఈజిప్టన్ జాతీయాశయాలకు విరుద్ధం అని వఫద్ పార్టీ సహాయ కార్యదర్శి మహమ్మద్ సులైమాన్ ఘునామ్‌పాషా ఈ వేళ విమర్శించాడు.

ఎన్నికలు వాయిదా వేయడాన్ని గురించి చర్చించి తమ భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుకోవడానికి వఫద్ పార్టీ ఈ 2 రోజుల్లో 8 పర్యాయాలు సమావేశం అయింది. వఫద్ పార్టీకార్యవర్గం మళ్ళీ రేపుకూడా సమావేశం అవుతుంది.

చెన్నరాష్ట్రంలో మాతాశిశు ఆరోగ్యసంరక్షణ ప్రణాళికముసాయిదా

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా సలహాదారురాక: రాజాజీతో సమాలోచన

మదరాసు, ఏప్రిల్ 15: ప్రపంచ ఆరోగ్యసంస్థవారు మదరాసు రాష్ట్రములో మాతాశిశు ఆరోగ్య సంరక్షణకు ఒక ముసాయిదా ప్రణాళికను మదరాసు ప్రభుత్వమునకు పంపారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్య శిశుసంరక్షణ నిధి కలిసి వారి జడ్జటుకు లోబడి ఈ ప్రణాళికను అమలు జరుపుతారు. ఇదే గాక సహాయం నిబ్బంది పరికరాలు, సప్లయిలు, విద్యా వేతనాల రూపాలలోకూడా వుంటుంది.

ప్రపంచ ఆరోగ్యవ్యవస్థ తాలూకు ఆగ్నేయ ఆసియా కార్యాలయ సలహాదారుడు డాక్టర్ టూలీ ఈ సందర్భమున ఇవ్వాళ ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి గారిని కలుసుకున్నారు. అంతకుముందు మదరాసు ప్రభుత్వ ఆరోగ్యమంత్రి శ్రీ ఎ. బి. షెట్టిగారితో కూడా వారు చర్చించారు.

ఇదివల మదరాసువచ్చి రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖవారితో మాతాశిశు సంరక్షణగూర్చి చర్చించినమీద ప్రపంచ ఆరోగ్యవ్యవస్థ, ఐక్యరాజ్య శిశుసంరక్షణనిధికి చెందిన ప్రతినిధులు ఈ ప్రణాళికను తయారుచేశారు.

ఈ ప్రణాళిక ననుసరించి (1) నిర్మాణల, నిరోధక లక్ష్యంతో మాతాశిశు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమము అమలు జరపాలనీ శిశు ఆరోగ్యసంరక్షణ కార్యక్రమమును ఆరోగ్యశాఖ క్రిందికి తీసుకొనిరావాలని (3) కొత్త శిక్షణ కేంద్రాలకు బదులు వున్న శిక్షణ కేంద్రాలలో సౌకర్యాలను అభివృద్ధి చేయాలనీ (4) ప్రతి దశలో శిక్షణకు ప్రాధాన్యమివ్వాలనీ (5) నూటికి 80 మంది గ్రామాల్లో నివసిస్తూ వున్నారనే సంగతిని గమనించాలనీ (6) మాతాశిశు ఆరోగ్య శిశు సంరక్షణను క్రమంగా వృద్ధిచేయాలని ఉద్దేశించబడింది.

మదరాసు నగరంలో మాతాశిశు సంరక్షణ శిక్షణ కేంద్రమును, పరిపాలనా విభాగమును ఏర్పాటు చేయాలని కూడా ముసాయిదా ప్రణాళికలో ఉద్దేశించబడింది. అదీగాక వివిధ రకాల పనులలో నున్నస్త్రీలకు శిక్షణ ఇవ్వాలనీ, వర్షాలకు ఆరోగ్య పరిశీలకులకు, మంత్రసానులకు శానిటరీ ఇన్‌స్పెక్టరకు శిక్షణ కేంద్రములను ఏర్పాటుచేసి శిక్షణకు సౌకర్యాలు ఎక్కువ చేయాలని కూడా ప్రణాళికలో సూచించబడింది.

ఆరోగ్య పరిపాలనకు మాతాశిశు సంరక్షణ కార్యక్రమంలో సర్వవిధాలా సహాయము చేయుటకు ప్రణాళికలో ఏర్పాట్లు చేశారు.

జూన్ 15 తేదీలోగ ఒక కార్యక్రమమును తయారుచేసి పంపవలసిందిగా మదరాసు ప్రభుత్వమును కోరారు.

ఈ కార్యక్రమం అందిన వెంటనే జులై 1 తేదీన అవసరమైన ఒప్పందములు జరిగి ఈ ప్రణాళిక 1953 నుండి అమల్లోకి రాగలదనిఅనుకుంటున్నారు.

'వివిధ ప్రజోపయోగ సంస్థలపైన క్రమంగా ప్రభుత్వ ఆధ్వర్యం ఏర్పడాలి'

బృహస్పతి గ్రహస్థితి రష్యన్ శాస్త్రజ్ఞుల పరిశోధన

లండన్, ఏప్రిల్ 11: బృహస్పతి గ్రహంయొక్క గర్భంలోతా రాళ్లు ఇనుముమయంగా వుంటుందనే సిద్ధాంతం తప్పనీ, ఈ గ్రహంలో నూటికి 80 వాట్లు హైడ్రోజన్ వాయువేనని, రష్యన్ శాస్త్రజ్ఞులు కనిపెట్టినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

సిరియా-ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలు

డెమాస్కస్, ఏప్రిల్ 14 సిరియా ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్‌తో రాయబారి సంబంధాలు ఏర్పాటుచేసుకోడానికి నిశ్చయించింది.

ప్రధాని నెహ్రూ ఉద్బోధ: రైలుమార్గాల వర్గీకరణ కార్యక్రమ సమాప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: "భారత రైల్వేలను ప్రభుత్వంవారు దక్షతతో అత్యంత జయప్రదంగా నిర్వహించారు. ఈ విజయమువల్ల భారతి ప్రజలు, ప్రభుత్వము ఉత్సాహితులై ప్రభుత్వ వ్యాపారప్రమేయాలను ప్రజోపయోగములయిన వ్యవస్థలకు, ముఖ్యంగా ప్రధాన పరిశ్రమలకు, క్రమేపీ ఇతర పరిశ్రమలకు విస్తరింప జేస్తారని ఆశిస్తున్నాను." అని ప్రధాని నెహ్రూ నేడు ఉత్తర, ఈశాన్య, తూర్పు రైల్వేలను ప్రారంభిస్తూ అన్నారు.

ఈ మూడు రైల్వేల ప్రారంభంతో గత సంవత్సరం ఈ నాడు ప్రారంభమైన రైల్వేల పునర్వర్గీకరణము పరిసమాప్తి జెందింది నేటి సాయంకాలం 6-15 కు పండిత నెహ్రూ ఒక చిన్న మీటలాగగా కొత్త రైల్వే ప్రాంతాలుకల భారతదేశ చిత్రపటముపై గల తెర తొలగిపోయింది. ఈ పటము విద్యుద్దీపకాంతులతో శోభిస్తూవుండెను.

ఈ మూడు రైలుమార్గాలను ప్రారంభిస్తూ పండిత నెహ్రూగారు ఇలా అన్నారు.—

"మనరైల్వేలు అనేకవిధాల మనకు గర్వకారణమైనవి. రైల్వేలవంటి జాతీయసంపద మరొకటి లేదు. ప్రభుత్వంవారు వాటిని తమ ఉద్యోగుల ద్వారా నిర్వహిస్తున్నారు; కంట్రోలు చేస్తున్నారు. ప్రభుత్వంవారు పరిశ్రమలను నిర్వహించే విషయమై వాదోపవాదాలు చెలరేగుతున్న ఈ రోజులలో, పరిశ్రమలను ప్రభుత్వంవారు సమర్థతతో నిర్వహించడం విషయమై కొందరు సంశయం వెలిబుచ్చుతున్న ఈ రోజులలో, ప్రయివేటు వ్యక్తులు, కంపెనీలు నిర్వహించదగిన పరిశ్రమలలో ప్రభుత్వం అక్రమంగా ప్రవేశిస్తున్నదని కొంతమంది తలుస్తున్న ఈ రోజులలో ప్రభుత్వంవారు రైల్వేలను అత్యంత జయప్రదంగా నిర్వహించారనే ఎరుకయన్ని జ్ఞాపకముంచుకోవాలి. మాడివతరగతి ప్రయాణీకుల సౌకర్యాలు చాలా హెచ్చినందుకు సంతోషం కలుగుతున్నది రైల్వేలను ఉపయోగించేవారిలో అత్యధిక సంఖ్యాకులు మూడవతరగతివారే. ముఖ్యంగా ప్రయాణంచేసే సౌకర్యాలు ఇతర తరగతులవారికి వుండాల్సిందే కాని మూడవతరగతి ప్రయాణీకులకు

(2-వ పేజీ చూడుడు)

రాయలసీమలో భారతసర్వసేనాని కరియప్ప పర్యటన ప్రారంభం

చిత్తూరుజిల్లాలో క్షామపరిస్థితుల పరిశీలన: ప్రజాసహకారం అవసరమని విజ్ఞప్తి

చిత్తూరు, ఏప్రిలు 14. భారత సర్వసేనాని జనరలు కరియప్ప, రాయలసీమ క్షామపరిస్థితులను ముఖ్యంగా నీటి ఎద్దడిని స్వయంగా తెలుసుకొని, సైనిక సిబ్బందిచే వీలైనంత సహాయం చేయించుటకు, యివాళ పర్యటన ప్రారంభించారు. ప్రజలకు పశుగణానికి, నీటికొరత నివారించుటకుగాను కొత్తబావులను త్రవ్వుటలోనూ, ఉన్న బావులను బాగు చేయించుటలోను, సైనిక ఇంజనీర్ల సహా

గంటల పంచాంగం

శోభన సంవత్సర చైత్ర బహు సప్తమి 1952 సం॥ ఏప్రిల్ 16 బుధవారం బహు సప్తమి రా 3-45 వూపా రా 2-1 వర్జ్యం ప 12-23 ల 1-54 కు.

బహు అష్టమి ఏప్రిల్ 17 గురువారం బహుఅష్టమి రా 1-36 ఉపా రా 12-3 వర్జ్యం ప 9-33 ల 11-4 కు.

ఆంధ్రపత్రిక

ఒక రేయిని యొకరింపంబడదు. యప్పటియు తన మనంబున కగు దా నొకరుండు పనిపెట్టుటకై పరాయణము కరమరర్మవసమం కెల్ల. (మహాభారతము)

శోభన సం॥ చైత్ర బహు సప్తమి

బుధవారం

కాంగ్రెస్—రాజాజీ

"కాంగ్రెసు పరిపాలన అనే ప్రయోగం పోవాలి ప్రజల పరిపాలన అనే ప్రయోగం రావాలి. ఈ పరివర్తన ఎలా సంభవమో యావద్భారత దేశానికీ దక్షిణాపథం దారి చూపుతున్నది," అని కాంగ్రెసుపార్టీనాయకుడై ముఖ్య మంత్రి పదవిని స్వీకరించిన శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు గత ఆదివారం వెల్లడించిన అభిప్రాయాలు వారి విశాలదృక్పథానికీ, వారి విశిష్టతకు నిదర్శనములు. కాంగ్రెసు పరిపాలన అనే ప్రయోగం పోవాలంటే కాంగ్రెసే పోవలసివుంటుందనే యథార్థాన్ని రాజగోపాలాచారిగారు గుర్తించక పోలేదు. గాంధిజీ సలహాను అనుసరించి కాంగ్రెసు వాదులు కాంగ్రెసు సంస్థను రద్దుచేసి వేయకపోవడం వల్లనే ఈ రాష్ట్రంలో ఈ విధమైన పరిస్థితులు ఏర్పడినవని రాజగోపాలాచారిగారు నమ్ముతున్నారు. కనుక ఈ పరిస్థితులను తొలగించివేయడానికి ఇదే విధమైన పరిస్థితులు ఇతర రాష్ట్రాల్లో ఏర్పడకుండా చేయడానికి వెంటనే కాంగ్రెసును రద్దుచేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి సలహా ఇస్తున్నారు.

"ప్రజలందరూ ఒక్కటే. దేశం అంతా ఒక్కటే. ఈ పార్టీవిభేదాలు క్రమంగా అంతరించి పోతవి" అని చెప్పి రాజగోపాలాచారిగారు తమ వాదాన్ని సమర్థించుకోన ప్రయత్నించారు. అంటే యథార్థమైన ప్రజాస్వామికంలో ప్రభుత్వమేగాని పార్టీలు వుండవన్న మాట! అయితే ఆ ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారో రాజగోపాలాచారిగారు వివరించలేదు. నేటి పీపుల్సు డెమోక్రసీలలోనూదిరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పార్టీ తప్ప మరొక పార్టీ వుండరాదనీ, ఆ పార్టీ ఏర్పాటుచేసే ప్రభుత్వమే ప్రజల ప్రభుత్వంగా పరివర్తన పొందుతుందని రాజగోపాలాచారిగారి అభిప్రాయమా? ప్రజాస్వామికప్రభుత్వ నిర్వహణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీ, ఆ పార్టీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించే ప్రతికూలపక్షం సహకరించాలని రాజగోపాలాచారిగారు కాంగ్రెసు పార్టీ నాయకత్వాన్ని స్వీకరించిన తరువాత చేసిన తొలి ప్రసంగంలో సూచించారు. ఇప్పుడు అసలు పార్టీ తత్వం, ముఠాతత్వం పోవాలని అంటున్నారు.

ముఠాతత్వం సమూలంగా పోవలసిందే. పార్టీలు బలపడి, క్రమశిక్షణతో వ్యవహరించడం ప్రారంభం కాగానే ముఠాతత్వం దానికది అంతరించిపోకతప్పదు. కాని పార్టీలు, పార్టీ తత్వాలు ఎంతచేసినా అంతరించవు. రాజకీయ పార్టీలు కొన్ని ఆర్థిక, రాజకీయ, సాంఘిక లక్ష్యాల సాధనకు ఏర్పడి, ఆ లక్ష్యాలను సాధించిన అనంతరం రద్దు కావాలనే వాదన వినుర్కకు నిలవదు. సమాజంలో అసమానత్వం అంతరించనంతవరకు, తరతమభేదాలు పూర్తిగా తొలగిపోనంతవరకు, రాజగోపాలాచారిగారు భావించినట్లు మానవుని హృదయం పూర్తిగా పరివర్తన పొందనంతవరకు విభిన్న, పరస్పర విరుద్ధ లక్ష్యాల సాధన కేర్పడిన రాజకీయ పక్షాలు అంతరించడంఅసంభవం. ఈవిధమైన మార్పును శాంతియుతమార్గాన సాధించుటకే కాంగ్రెసుకృషిచేస్తున్నది. ఈ మార్పును శీఘ్రంగా దౌర్జన్యపద్ధతులద్వారా సాధించడానికి కృషిచేస్తున్న పార్టీలున్నవి. ఈ మార్పును ప్రతిఘటించడానికి కృతనిశ్చయమైయున్న పార్టీలు వున్నవి. రాజగోపాలాచారిగారు సలహా ఇచ్చినట్లు కాంగ్రెసును రద్దుచేయడంవల్ల మిగిలిన పార్టీలు అంతరించినోవు. పార్టీవిభేదాలు సమసిపోవు. అసలు కాంగ్రెసు కేవలం బ్రిటిష్‌వారిని ఈ దేశం నుంచి వెళ్ళకొట్టడానికి మాత్రమే ఉద్భవించిందనే వాదంకూడా సరియైనదికాదు. స్వాతంత్ర్యాన్ని సంపాదించిన అనంతరం దేశం ఏవిధంగా పరిపాలింపబడాలి? స్వతంత్ర భారతంలో ఆర్థిక, సాంఘిక వ్యవస్థ ఎలావుండాలి? అనే ప్రశ్నలకు సమాధానమివ్వవలసిన బాధ్యతకూడా కాంగ్రెసుపైవున్నది. కనుకనే 1930 లోనే అఖిలభారత జాతీయకాంగ్రెసు ఆర్థిక ప్రణాళికను తయారుచేయడం జరిగింది. కాంగ్రెసు వచ్చిన పని అయిపోయిందని భావించడం ఈ దృష్ట్యా ఎంతమాత్రం సబబుకాదు.

కాంగ్రెసు వెనుకటివలెనే భారతజాతీయ సంస్థవలె వ్యవహరించడానికి వీలుగాదనివాదింపవచ్చును. పండిట్ నెహ్రూ ఇటీవల హెచ్చరించినట్లు ఇకముందట కాంగ్రెసు ఒక రాజకీయపక్షం మాదిరిగానే వ్యవహరింపవలసిరావచ్చును. అంత మాత్రాన కాంగ్రెసు నిమజ్జనం కావాలని ఆందోళన చేయడం ఏవిధంగానూ సమర్థనీయంకాదు.

కాంగ్రెసేగాదు, ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికిన్నీ ఆ ప్రభుత్వం కేవలం పార్టీప్రభుత్వంగా వ్యవహరించడం ఈ రాష్ట్రంలోనేగాదు, ఎక్కడా సాధ్యంగాదు; ప్రస్తుత పరిస్థితుల్లోనే గాదు; ఏ పరిస్థితుల్లోనూ సాధ్యంగాదు. రాష్ట్రప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చడానికే ఏప్రభుత్వమైనా ప్రయత్నింపవలసి వుంటుంది. ఆ అవసరాలను పేర్కొని వాటిని తీర్చడానికి ఏ ప్రణాళిక ఎక్కువ ప్రయోజనకరమో విచారించి ఆ పార్టీలు ఎన్నికల ప్రణాళికలను తయారుచేస్తవి. ఆప్రణాళికల ననుసరించే ప్రజలు పార్టీలను ఎంచుకుంటారు ఆవిధంగా పార్టీలను ఎంచుకోవడం తప్పని రాజగోపాలాచారిగారు అభిప్రాయపడుతున్నట్లు కన్పిస్తుంది. కమ్యూనిజంలాంటిదే కాంగ్రెసిజం అని హెచ్చరించిన రాజగోపాలాచారిగారు ఈ రెంటికంటే ప్రమాదకరమైన "ఇండి విద్యుయలిజం" (వ్యక్తిత్వం)ను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెసు పార్టీకి మెజారిటీ లేనటువంటి సందర్భాల్లో అవసరానికి 'ఇజం' ఉపయోగపడవచ్చును కాని అసలు సమస్యలను పరిష్కరింపలేవు

ప్రస్తుతం ఈ రాష్ట్రంలో కాంగ్రెసుకు మెజారిటీ లేదు కాబట్టి, లేకపోయినా ప్రభుత్వాన్ని కాంగ్రెసు ఏర్పాటు చేసింది కాబట్టి ఈ ప్రభుత్వం కేవలం కాంగ్రెసుపార్టీ ప్రభుత్వంగా వ్యవహరింపలేదని రాజగోపాలాచారిగారు వాదిస్తే అట్టి వాదనకు ఎవరికీ అభ్యంతరం వుండదు. అట్టి ప్రభుత్వ పరిపాలనను కాంగ్రెస్ పరిపాలనగా ఎవ్వరూ అభివర్ణించరు కాంగ్రెసు పార్టీ అధ్వర్యాన ఏర్పడింది కాబట్టి ఈ ప్రభుత్వం ప్రధానంగా కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను అనులు జరపాలనే రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు. ఒక అసాధారణ పరిస్థితిని ఎదుర్కొనడానికి ఒక అసాధారణ చర్య తీసుకోవలసి రావచ్చు. కాని అదే కార్యక్రమాన్ని సామాన్య పరిస్థితులలోనూ అనుసరించాలంటే అందువల్ల లాభంకంటే నష్టమే ఎక్కువ వుండవచ్చు

పత్రికా రచయితల సంఘ బలాభివృద్ధి

రూ. 5 లక్షల నిధి వసూలు

చలపతిరావు గారి ప్రకటన

కలకత్తా ఏప్రిల్ 14: అ. భా. పత్రికారచయితలమహాసభ కలకత్తాలో గత ఆదివారంనాడు యం చలపతిరావుగారి అధ్యక్షతన జరిగింది. చలపతిరావుగారు నేడు యిక్కడ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ అభిప్రాయము యిలా వెల్లడించారు.

పత్రికారచయితల మహాసభ అంతకంతకు బలీయమవుతున్నది. ఈ యాదృచ్ఛికత పత్రికా రచయితల సంఘీభావము కొలది మాసాలలోనే పూర్తిగా సిద్ధించ గలదు. పత్రికా సంస్థల నిజ పరిస్థితులను పరిశీలించే నిమిత్తమై ఒక కమిటీని ఇండియా ప్రభుత్వము త్వరలోనే నియమించగలదు. ఈకమిటీ ద్వారా పరిశీలన జరుగకూడదని పత్రికా సంస్థలు అభ్యంతర పరచేయొడల, తమ వ్యవహార నిర్వహణమును తామే గర్హించి ఖండించుకొన్నట్లుపుతుంది.

పత్రికారచయితల సంఘమువారు ఒక పత్రిక ఉండాలి. ఈసంస్థకు రూ 5 లక్షల మూల నిధి కావాలి. అందుకొరకై విజ్ఞాపన చేశాము. ఆమొత్తము వసూలు కాగలదని నాకు ధైర్యము ఉంది. దేశంలో పత్రికలకు తెల్లకాగితం సప్లయి తగ్గిందనే సాకు చెప్పి పత్రికలలో పనిచేసే రచయితలను చాలామందిని పత్రికా సంస్థల ఆసాములు పనిలోనుండి నిరంకుశంగా తొలగిస్తున్నారు ఈసాకు చెప్పడానికి తగిన సందర్భాలకాలు క్రమంగా తొలగి పోతున్నాయి. పత్రికలను అచ్చువేసే తెల్లకాగితంధర తగ్గుతోంది. కనుక, సంపాదకులను, పత్రికా రచయితలను పనిలోనుంచి తీసివేయటం మానాలి. చలపతి రావుగారు నేటిరాత్రి లండన్ పోతున్నారు. మహాసభకు వచ్చిన ప్రతినిధులుకూడా స్వస్థానాలకు నేటి సాయంత్రం పోవుచున్నారు.

కొరియాలో కమ్యూనిస్టు సైన్యాల బలం

జనరల్ వాన్‌ఫ్లీట్ ప్రకటన

అష్టమసైన్య కేంద్ర కార్యాలయం (కొరియా), ఏప్రిల్ 14. "కొరియాలోని కమ్యూనిస్టు సైన్యాలు పెద్ద ఎత్తున దాడి ప్రారంభించవలవు. అయితే అట్టిదాడి పదిరోజులకు మించి సాగించగలిగిన బలం కమ్యూనిస్టులకు లేదు" అని అమెరికా అష్టమసైన్యాధిపతి జనరల్ జేమ్స్ వాన్‌ఫ్లీట్ నేడిక్కడ ప్రకటించారు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు:- "అమమ సైన్యం ఇంతవరకు సాగించిన యుద్ధం ఫలితంగా 81,007 మంది కమ్యూనిస్టు సైనికులు హతులైనారు. 1,88,588 మంది గాయపడ్డారు. 27,937 మంది ఖైదీలుగా పట్టుపడ్డారు. యుద్ధ పరికరాలు కూడా విశేషంగా నష్టమైనవి."

కృష్ణమీనన్ ఢిల్లీ ప్రయాణం

లండన్, ఏప్రిల్ 14. భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపేనిమిత్తం లండన్‌లోని భారతీయ హైకమిషనర్ కృష్ణమీనన్‌గారు నిన్నటి విమానంమీద ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

మార్కాపురం తాలూకా క్షామపరిస్థితి

సంజీవరెడ్డి ప్రభృతుల పరిశీలన

మార్కాపురం, ఏప్రిల్ 12. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాయలసీమ క్షామ నివారణ సంఘ అధ్యక్షుడు కార్యదర్శులు నీలం సంజీవరెడ్డి, కళా వెంకట్రావు, పిడతల రంగారెడ్డి (ఎం. ఎల్. ఎ.) గార్లు నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు. ఇక్కడికి వచ్చేముందు వీరు బొందలపాడు, భూపతిపల్లి, తిప్పాయపాలెం, దేవరాజుగట్టు గ్రామాలకువెళ్లి క్షామ స్థితిగతులు తెలుసుకొని, చిన్నచిన్న సభలలో ప్రసంగించారు. దేవరాజుగట్టులో వీరు గంజికేంద్రానికివెళ్లి అక్కడ యిచ్చే గంజిని తినిఖీచేసి, గంజిలో ఉప్పుకలిపి ఇవ్వాలని సూచించి, అందుకోసం రూ. 10/-లు ఇచ్చారు. మంచినీటి నూతులు చూసి, పూడిక తీయించేందుకుగాను స్థానిక కాంగ్రెసువారి కి. రామిరెడ్డి గారికి రూ. 100/-లు ఇచ్చారు.

స్థానిక పంచాయితీబోర్డు ఆఫీసు ముందు జిల్లా క్షామనివారణ సంఘ అధ్యక్షుడు రంగారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. మార్కాపురం తాలూకా కాంగ్రెసుపక్షాన ఎం. తిజ్జిల్ వేగ్‌గారు ఒక విజ్ఞాపిక సమర్పించారు. త్రిపురాంతకంఫిర్కా జనాభాలో నూటికి 55 మందికి పైగానూ, దోరణాలఫిర్కా జనాభాలో నూటికి 35 మందికి పైగానూ జీవనాధారం కోసమూ, పనుల నిమిత్తమూ సర్కారు జిల్లాలకు వలసవెళ్ళారనీ, ఇక్కడి మైనర్ ఇరిగేషన్ పనులూ రోడ్లపనులూక్షామనివారణ కాంక్రీంద జరిపించాలని అందులోకోరారు. పశుగ్రాసం కొరతినుగురించి తెలిపి, ఆడవులలో ఉచితంగా మేపుకొనే సదుపాయం కలిగించడం అవసరమన్నారు. గంజికేంద్రాలలో గంజికి బదులు సంకటి ఇప్పించడం అవసరమన్నారు. మార్కాపురం విజయవాడలమధ్య అదనపురైళ్లు నడిపించాలనీ, మార్కాపురంలో కొన్నులకేంద్రం అవసరమనీ, మార్కాపురం గజ్జలకొండ, కోమటికుంట- సుంకేశుల, కట్టూతుల, తిప్పాయపాలెం- భూపతిపల్లి, బొందలపాడు రోడ్లను నిర్మించాలనుకొని పాటక జనానికి పనులు కల్పించాలన్నారు. ఆర్. డి. ఓ. ఆఫీసును ఇక్కడేవుంచాలనికూడా కోరారు.

సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ, చిత్తూరు తాలూకాలో పోలిస్తే ఇక్కడి స్థితిగతులు అంతహీనంగా లేవన్నారు. ప్రజలు స్వయంసహాయం మీద ఆధారపడాలనీ బయటినుంచి వచ్చే అల్పసహాయంతో క్షామ సమస్య తీరదనీ అన్నారు. రాష్ట్రప్రభుత్వం 5 కోట్లూ, కేంద్రప్రభుత్వం 2 కోట్లూ మంజూరుచేసి పరిస్థితిని సహాయం చేయడానికి యత్నిస్తున్నారన్నారు.

కాంగ్రెసే ఉత్తమ వ్యవస్థ అనీ, భారత ప్రజలకు జవహర్‌లాల్ నెహ్రూయే ఉత్తమనాయకుడనీ వీరి అధ్వర్యానే ప్రజలకు రక్షణా, శాంతి వుంటవనీ అన్నారు. కోరికలు ఎన్నో వున్నాయనీ, కొన్ని ఇబ్బందులు తీర్చడానికి తాము ప్రయత్నిస్తామనీ, ప్రజలుకూడా తమ బాధ్యతలను విధులనూ గుర్తించాలనీ అన్నారు. కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న వాగ్దానాలనూ, చూపుతున్న ఆశలనూ గురించి చెపుతూ పరిపాలన ఒకక్రమాన జరగాలనీ లేనిచో సర్వనాశనమవుతుందనీ, ప్రజలు కాంగ్రెసునూ, నెహ్రూబాయ కన్నిన్ని బలపరచాలనీ అన్నారు.

జి. రఘురామయ్యగారు ఈప్రాంతస్థితిగతులు వివరిస్తూ రు 1,62,000 ల ఖర్చుమేరకు పనులు మంజూరు అయినా, పబ్లిక్ కాంట్రాక్టుపద్ధతి ప్రకారము కార్మికులకు రు. 82000/-లు మాత్రమే ముట్టుతున్నాయనీ, ఈపద్ధతి రద్దుచేయాలనీ, ఈజిల్లాబోర్డు ఉద్యోగులు మూడుమాసాలనుంచీ జీతాలులేక నానాబాధలూ పడుతున్నారనీ అన్నారు. యక్కలి రామయ్యగారు మేరిలేక జాలుగెడులతుల పశువులు అహోరిస్తున్నాయనీ త్వరలో అడవులలో మేపుకోవందుకు అనుమతులు ఇప్పించడం అవసరమనీ ఈ తాలూకా అంతా క్షామపీడితమైవుండగా 12 గ్రామాలను మాత్రమే క్షామపీడితాలుగా ప్రకటించడం అన్యాయమనీ అన్నారు. టి. వి. సుబ్బయ్యగారు కొలుకుల చెరువు మరమ్మతు వంటనే జరిపించాలన్నారు.

కళా వెంకటరావుగారు ప్రస్తుత పర్యటనలో తమ అనుభవాలు తెలిపి, ప్రస్తుతపరిస్థితి గురించి తాము గవర్నరుతో మాట్లాడారనీ, వారికి ఇక్కడి స్థితి గతులు బాగాతెలిసి, చాలా సానుభూతితో వున్నారనీ అన్నారు. బ్రిటిష్ వారి హయాములో బెంగాలులో క్షామం వస్తే, సహాయం చేసే దిక్కులేక కొన్నిలక్షలమంది చనిపోయారనీ ఇప్పటికి ప్రజాప్రభుత్వం కనక తగు సహాయం చేయడానికి పర్యత్నాలూ జరుగుతున్నాయనీ అన్నారు. అధికారులు కరువు పనులకూ గంజికేంద్రాలకూ ధారాళంగా మెతెలు మంజూరు చేస్తున్నారనీ, ప్రజలు తమ బాధ్యతలను గుర్తించి వ్యవహరించాలనీ అన్నారు. ప్రజలు ముఖ్యంగా యువకులు విద్యార్థులు క్షామపీడిత ప్రాంతాలలో సేవకు ముందుకువచ్చి, కరువు పనులూ సహాయ కార్యాలూ సక్రమంగా జరిగేటట్లు చూడాలన్నారు.

డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లుగారు సంజీవరెడ్డి ప్రభృతులకు వింధుపేరాలు. సంజీవరెడ్డి ప్రభృతులు నేటిరాత్రి కంభం పోతున్నారు. మహాసభకు వచ్చిన ప్రతినిధులుకూడా స్వస్థానాలకు నేటి సాయంత్రం పోవుచున్నారు.

కడప జిల్లాలో క్షామ నివారణ కలాపాలు

ఫామిన్ కమీషనర్ హెజ్మాడీ పరిశీలన

కడప, ఏప్రిల్ 11: ఫామిన్ కమీషనర్ ఎ ఎస్ హెజ్మాడీ సంగళవారం మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. వెంటనే కరువుపనులు ఆజమాయిషీ చేస్తున్న స్థానికాధికారులను సమావేశపరచి, ఇంతవరకూ అయిన పని వివరాలు తెలుసుకొన్నారు. ఈ పనులను సమాభావంతో నిర్వహించాలని వారిని ఉద్బోధించారు.

బుధవారంనాడు జిల్లా కలెక్టరు బి పి కోవంద మూర్తిగారితో కలిసి బద్వేలు తాలూకాలో చాలా గ్రామాలు చూసివచ్చారు. ఆ పొయం త్రం పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ బద్వేలు తాలూకాలో 10 గ్రామాలలోతిప్ప మిగతా అన్నిచోట్ల మంచినీటి సదుపాయం బాగా వున్నదన్నారు. నీరు దొరకకుండావున్నవి పరికుంటు, ఆ చుట్టుపట గ్రామాలకు లారీలద్వారా నీటి సపయికి ఏర్పాట్లు జరిగాయని చెప్పారు. నూతులు తివ్వటానికి యంత్రి పరికరాలను ఉపయోగించటానికి ఆ పని తెలిసిన సైనికుల సహాయం పొందనున్నామనీ, మిగతా పనికి స్థానికంగా పనులు దొరకని వారిని వినియోగిస్తామనీ అన్నారు. ప్రజలు నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలనీ, సూచనలు ఉపయోగకరమైనవైతే ఆయా పనులు నిర్వహింపబడేటట్లు తాను శ్రద్ధ వహిస్తామని కూడా చెప్పారు.

గురువారం వాడు పులివెందుల, మమ్మలమడుగు తాలూకాలు చూసి వచ్చాక మరల పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఆప్రాంతాలలో నీటికొరత తీరిపోయిందని త్రాగుటకు తగినంత నీరు లభిస్తున్నదని చెప్పారు. పొలాలలోని నూతుల నీరు వ్యవసాయానికి కొంతవరకు సరిపోతుందన్నారు. పులివెందుల తాలూకా కొన్నమవారి పల్లి గ్రామంలో మంచినీరు దొరకటంలేదని లారీలలో సప్లయి చేయవలసిందిగా తాసిల్దారుకు ఉత్తరువు చేశామనీ అన్నారు. ఈ రెండు తాలూకాలలో మొదలు పెట్టిన కరువు పనులు ఉన్న కార్మికులందరికీ పని ఇచ్చేందుకువీలు కానీ, కాబట్టి ఇంకా కొన్ని పనులు ప్రారంభించాలని అన్నారు.

గంజి కేంద్రాల గురించి ఇల్లా చెప్పారు: 800 గ్రామాలకు 254 కేంద్రాలు ఏర్పాటు చేశాము. 800 మందికి ఒక కేంద్రం ఉండేలాగ వీటిని ఎక్కువ చేయదలిచాము. చవక ధరల డిపోలలో ధాన్యాలు తగినంతగా వున్నాయి. పులివెందుల సంతలో 50 టన్నుల జొన్నలు అమ్మకానికి రాగా చూశాము. ఇక్కడి ఎండలు ఎక్కువగా వున్నాయి. ఇందువల్ల కొన్ని ప్రాంతాలలో మంచినీటి ఇబ్బంది కలగవచ్చు. ఆ సందర్భంలో ఉపయోగించుదుకు ఎక్కువ లారీలు సిద్ధపరుస్తున్నాము. ఈ విషయాల పరిస్థితిని తొలగించడానికి అవసరమైనదంతా చేస్తున్నాము. చేస్తాము. ప్రజల సహకారం కోరుకొనుచున్నాము.

కడపజిల్లాను క్షామ ప్రాంతంగా ఎందుకు ప్రకటించలేదని అడగగా, అట్లా ప్రకటించకుండానే ఫామిన్ కోడ్ ప్రకారం చేయవలసిన దానికంటే కూడా ఎక్కువ సహాయమే ప్రభుత్వం చేస్తున్నారుకదా అన్నారు. ఎర్రజొన్నల ధరను కొంత తగ్గించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నారని కూడా చెప్పారు.

అనంతరం కమలాపురం, పెద్దచెప్పల్లి, సిద్ధవటం మొదలైన గ్రామాల నుంచి వచ్చిన చాలామంది రైతులు కమీషనరుకు మహజర్లు సమర్పించారు. నీటిపారుదల ఏర్పాట్లు చేయాలనే వారు కోరారు. ఆ విషయమై కలెక్టరు పరిశీలిస్తారని హెజ్మాడీ అన్నారు.

రామకృష్ణ మిషన్ సహాయ కార్యాలు

రామకృష్ణ మిషన్ వారు నిన్న రాజంపేట తాలూకా నీరాంపేటలో ఒకటీ, అప్పరాజుపల్లిలో ఒకటి సహాయకేంద్రాలు ఏర్పాటుచేశారు. మొన్న స్వామి నిత్యబోధానంద పత్తూరులో పుపోషణ కేంద్రం ప్రారంభించారు. రోజుకు 300 పసుపులకు మేపతగిన పశుగ్రాసం ఇక్కడ ఉంది. పశుగ్రాసం రవాణా కావడం ఆలస్యమవుతోందనీ, ఇంకా కొంత గ్రాసం రావడంతోటే మిగతా కేంద్రాలు ప్రారంభిస్తామనీ వారన్నారు. ప్రభుత్వం గ్రాసం రవాణా త్వరగా జరిగేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది.

కాకినాడ నుంచి 252 బస్తాల బియ్యం వచ్చాయనీ వాటిని రాజంపేట, రాయచోటి తాలూకాలలో పంచనున్నామనీ స్వామిజీ తెలిపారు.

నిన్న ఆగిన ప్రమాదానికి గురిఅయిన సిద్ధవటం తాలూకా కడమలో పల్లిలోని 75 కుటుంబాలకు బియ్యము, బట్టలు స్వామిజీ సప్లయిచేశారు ఈ ప్రమాద బాధితులకు ఇంకా కొంత సహాయం చేయతలుస్తున్నారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: నేపాలీ నేషనల్ కాంగ్రెసు అధ్యక్షుడు డి. ఆర్. రెడ్డి పండిట్ నెహ్రూతో నిన్న సంప్రతింపులు జరిపాడు. ఆయన రేపు రాజేంద్రప్రసాద్‌గారిని కూడా చూస్తారు. నేపాలులో రాజ్యాంగ పరిషత్తుకు త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి,

పండిట్ నెహ్రూతో తాను ఈ ఎన్నికల వ్యవహారంగురించి సంప్రతింపులు జరపానని రెడ్డిగారు విల్లడించారు.

నెహ్రూ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

చేసే పౌకర్యాలే లెక్కలోనికి వస్తవి. గ్రామీణ పనివారి పౌకర్యాల విషయమై ఒక్కమాట చెప్పతాను. చిత్తరంజన్ ఇంజన్ ఫాక్టరీని నిర్మాణము, దాని చుట్టూ వలిసిన పట్టణము సర్వతోముఖాభివృద్ధికి సూచకంగా వున్నాది పరిశ్రమ అయిన ఈఫాక్టరీకంటే ఈ ఫాక్టరీలో పనిచేసే కార్మికులకు కల్పించబడిన పౌకర్యాలు నా మనస్సును యెక్కువగా ఆకర్షించాయి. పనివారికి చిన్న మంచియిండ్లు కట్టారు అద్దె చాలా తక్కువ ఆఫీసరర్లో పాటు సామాన్య కార్మికులకుగూడా విశాలానికి, విహారానికి యేర్పాటులు చేయడం వాకు చాలా సంతోషం కలిగించింది. మన జాతీయ జీవితాన్ని కలుషితంచేస్తున్న వర్గవివక్షతలు అక్కడ అంతగా కనబడలేదు. ఖరగ్‌పూరులో పనివారియిండ్లు ఘోరంగా వున్నాయి. కాన్పూరు, కలకత్తా, బొంబాయి, ఢిల్లీలలోకూడ పనివారు అవస్యాకరమైన మురికివాడల్లో నివసిస్తున్నారు ఇటి యిండ్లలో మానవులను వుంచడం యెంతమాత్రము సమంజసం కాదు గుర్గాంధ పూరిలోమైన యిటి మురికివాడల్లో నివసించేకంటె అరుబయట నివసించడం మేలు. "మేము చాలా చింతిస్తున్నాము. మేము సదుద్దేశ్య పూరితులు మైనప్పటికీ పనివారికి శుభ్రమైన యిండ్లుకట్టడానికి మాకు డబ్బులేదు' అని ఏ దేశము చాలాకాలం చెప్పకూడదు. మానవుని ఆత్మగౌరవానికి భంగం కలిగించేవాటిని మనం మరిస్తే ఉపద్రవం కలుగుతుంది.

ఈస్టిండియన్ రైల్వేను విభజించే విషయమై బాదాపవాదాలు ప్రబలివున్నవి. ప్రాంతీయాభిమానాలను, అనురాగాలను నేను అర్థం చేసుకోగలను. కాని వీటికంటె ప్రజాహితము యొక్కువైనది. ప్రజాహితానికి మొదటి స్థానం యివ్వాలి. ప్రాంతీయాభిమానాలకు, అనురాగాలకు రెండవస్థానం యివ్వాలి. క్రొత్త యేర్పాటు ప్రజాహితానికి, సమర్థనం రైల్వేలను నిర్వహించడానికి కొరగధూతి మవుతుందనడానికి యెట్టి సందేహమూలేదు. కనుక ఈ వివాదాలను మానెదరుగాక! ఈ మార్పులవల్ల రైల్వేపనివారి కెవ్వరికీ నష్టంకలగదని రైల్వేశాఖమంత్రిస్పష్టం చేసి యున్నారు. కొంతమంది పనివారిని తీసివేస్తారని భయపడవలసిన పరిస్థితి లేదు. ఎవ్వరినీ తీసివేయరు, పనివారిని సమ్మతి లేకుండా వారిని ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశానికి మార్చరు. ఈరోధనము, ఈనూనచలు, ఉదారము, న్యాయము అయిన పని నేను తలుస్తున్నాను. ఈప్రకటన అనంతరము యేవ్యక్తికీ అసంతృప్తి పడనవసరం లేదు. ఈవిషయంలో రాష్ట్రాభిమానులు కూడా పుండవచ్చు. కాని స్వీయరాష్ట్రక్షేమం కంటె యావద్భారత దేశక్షేమం యొక్కువని తలచాలి."

ప్రతికూల ప్రదర్శనాలు

కలకత్తా, ఏప్రిల్ 14 రైల్వేల పునర్వ్యవస్థీకరణకు అనుమతి దెలపడానికి నేడు హౌరా డివిజన్ రైల్వేపనివారు బందలాదిగానిధులు ప్రదర్శనలుచేశారు. రాష్ట్రంలో అనేక ప్రదేశాల్లో యిట్టి సభలు జరిగాయి. ఏప్రిల్ 24 తేదీని 'అనుమతిదినంగా' జరపడానికి కలకత్తాలో జరిగిన ఒక మహాసభ నిర్ణయించింది. రైల్వేల పునర్వ్యవస్థీకరణమును సభవారు తీవ్రంగా ఖండించారు.

రాయలసీమలో కరియప్ప పర్యటన

(1 వ పేజీ తరువాయి)

బానిని తనిఖీచేశారు. ఈరెండు బావుల నీరు ప్రస్తుతం ప్రజలు వాడుకొంటున్నారు. అయితే నీరు తగినంతగా లేదు. చిత్తూరు పట్టణంలోని కొన్ని ప్రాంతాలను గూడా కరియప్ప చూచారు.

సైనికాధికార్లతోను, కలెక్టరుతోనూకలసి, కరియప్ప చిత్తూరుకు 3 మైళ్ల దూరంలోఉన్న ముదకంబట్టు అగ్రహారమునకు వెళ్లి, అక్కడ ప్రభుత్వం వారిచే త్రవ్వబడుచున్న నుంచి నీటిబావిని చూచారు. పట్టణంలో సంతపేట వంతెనవద్ద వదిగర్భమును తనిఖీచేశారు. చెన్నమశిగుడి, మల్లాపల్లి, బంగనపల్లి మొదలగు గ్రామాలకు వెళ్లారు.

చిత్తూరునుండి సాయంత్రం బయలుదేరి, జనరల్ కరియప్ప మద్రాసు ఏరియా కమాండర్ మేజర్ జనరల్ మోహంతీ, బ్రిగేడియర్ చావారి (ప్రభృతులు రాత్రికి మదనపల్లి వచ్చారు.

సివిల్ అధికారులతో చర్చలు

జనరల్ కరియప్ప రాయలసీమ క్షామపరిస్థితులను గురించి సివిల్ అధికారులను సమావేశపరచి వారితో చర్చించారు.

అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడపజిల్లాల కలెక్టర్లు, రాష్ట్రప్రభుత్వ క్షామ నివారణ కమీషనర్ వి. ఎస్. హెజ్మాడీ ప్రభృతులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

అనంతరం పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ, క్షామపరిస్థితులు స్వయంగా తెలుసుకొని, సైనిక సహాయం యెంతవరకూ నిర్ణయించుదు లోగలందులకు తాము వచ్చామని చెప్పారు.

క్షామ నివారణ కమీషనర్‌తోనూ, జిల్లా కలెక్టర్లతోనూ క్షామ పరిస్థితులను గురించి సమగ్రంగా చర్చించినట్లు కరియప్ప తెలియజేశారు. సైనిక సహాయంద్వారా కొన్ని పాములను త్రవ్వించి నీటి ఎద్దడిని నివారించవచ్చునని, పశుకొత్త బావులను త్రవ్వడానికి సైనిక వ్యవధిపడుతుందనీ, అదిగాక, పశువులకు యీయేడు త్వరగా ప్రారంభమవచ్చు అలాంటప్పుడు కొత్త బావులు త్రవ్వుతూండడం మంచిదనాదరి, కొంటే ఉన్న బావులను లోతుచేయడం మంచిదని కరియప్ప అన్నారు.

మదరాసు జలాన్వేషణ నిపుణులు అయిన బావులలో నీరు బాగా పుడుతుందని చూపితే సైన్యం అభావులను లోతుగా త్రవ్వగలరు. అవసరమైతే, నీటిని నిల్వచేయుటకు సూటాసైన్యం వసతి పరచును 3800 గాలనుల నీరు పట్టే లారీలను 1350 గాలన్ల కెపాసిటీ గల కొన్ని టాంకులు 100, లిప్ అండ్ పోర్టు పంపులను సైన్యం యిచ్చిందని, యిచ్చాక లారీలకు బండి

జండు ఓపియంట్ లస్

స్త్రీల కర్ణాభరణములు, నగలు ప్రకాశమును మరు ఇది పుట్టుకుట్టు కొప్పి, ఋతుస్రావము, సరిగా లేకుండుట, అధికముగా నగుట, శ్వేతప్రదరము, గర్భ స్రావము, గర్భపాతము, గర్భశోకయిందు కొప్పుమున్నవారికి పోగొట్టును.

ఇందు ఎలెక్ట్రిసిటీ, అశోక, అప్రోమా, అలుబ్దా, బ్రహ్మి, శతావరి, లోధ్ర, సులాంచి, గిజగోజా, అనునవి కలవు

6 డోసులకు రూ 4—0—0.

సుంగులు ప్రతి పట్టణములో, జండు కంపెనీ ఏజంట్లవద్దను దొరకును.

సోల్ ఏజంట్సు:

దామోదరు అండ్ కో,

113, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు - 3.

బ్రాంచ్: 10/94, మెయిన్ బజార్, విజయవాడ.

"ZANDU"

మద్రాసు ప్రభుత్వము విద్యుచ్ఛక్తి శాఖ

టెండరు నోటీసు

1. తిరువోవద్ద సిబ్బంది నివేశములు నిర్మించుటకు సీలు వేయబడి, కవర్లపైన "Construction of Staff quarters at Thanithrow Patrol Station specification No C. 484" అని వ్రాయబడి టెండరుదారు చేర్లలో పంపబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (ఉత్తరం), డాబాగార్డెన్సు, వాల్తేరు, ఆర్. ఎస్ గారిచే వారిఆఫీసునందు తేది 10-5-1952 పా 8 గం ల వరకు తీసికొనబడును.

2. ఫారాలు, షెడ్యూలు వగైరాలతో స్పెసిఫికేషను కాపీలు, "Form W. III Other remittances - receipts on account of the Superintending Engineer, Transmission Line Construction (North), Vizakhapatnam - Miscellaneous - State Madras - Sales of specification" అను పేరట ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోగాని అమ్మకపు పన్ను కలుపుకు రు. 12-3-0 (వాపసు చేయబడనిది) చెల్లించి ఆ చలాను చూపి దరఖాస్తు చేసి, (1) సూపరింటెండింగ్ ఇంజనీర్, ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (ఉత్తరం) వాల్తేరు, ఆర్. ఎస్. (2) సూపరింటెండింగ్ ఇంజనీర్, మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమ్, మాచ్‌ఖండ్ (జయపూర్ పోస్టు), ఆఫీసులవద్దనుండి పొందవచ్చును. అమ్మకపు పన్ను చేరి రు. 2-0-6 లకు (వాపసు చేయబడనిది) టెండరు నోటీసు, బిల్ ఆఫ్ క్వాంటిటీస్ కాపీలు మాత్రమే పైచెప్పిన ఆఫీసుల వద్దనుండి పొందవచ్చును.

3. డిపార్టుమెంటువారి ఫారములో భర్తీచేసి తేదీలోపున పంపని టెండరు నిరాకరింపబడును.

4. ఎట్టి కారణములు తెలుపకయే ఏ టెండరుగాని అన్ని టెండర్లను గాని నిరాకరించుటకును, టెండరులో తెల్పబడివున్న పనుల సంఖ్యను ఇద్దరు లేక ఎక్కువమంది కంట్రాక్టర్లచే నిర్మింపబడునట్లు విభజించుటకును కూడ సూపరింటెండింగ్ ఇంజనీరు గారు హక్కును రిజర్వు చేసికొనియున్నారు.

టి. కృష్ణస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ (ఉత్తరం)
వాల్తేరు ఆర్. ఎస్. తి 5-4-1952.

COMPETITIVE — OFFER! ALL SWISS WATCHES. Guaranteed 5 YEARS

ALARM TIME PIECE (ENGLISH) 16/-
-DO - SUPERIOR QUALITY..... 19/-
RAILWAY POCKET WATCH. (A) ..10/-
- DO -SUPERIOR RADIUM..... 12/-

1 Size 72
15 JEWELS R/GOLD 42/SUPERIOR 45/

2 Size 101
CHROME 18/- ROLLED GOLD 20/-
15 JEWELS WATER PROOF C/SECOND 52/

3 Size 88
4 JEWELS R/GOLD 22/SUPERIOR 25/-
15 JEWELS R/GOLD 40/SUPERIOR 43/
POSTAGE FREE ON ORDER FOR 2

PIONEER WATCH Co
Post Box No 11428, Calcutta

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స కొరకు లాంఉ చిలం జి వి ఆండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర శ్రీ మము" పాలపురం, తూ. గోదావరి.

మద్రాసు వార్తలు

నూతన అసెంబ్లీ భవనం తనిఖీ

మద్రాసు, ఏప్రిల్ 14 ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు స్పీకరు శ్రీ కె. శివషణ్ముగంపిళ్ళగారు ఇవ్వాళ నూతన అసెంబ్లీ భవనమును తనిఖీ చేసినారు. మంత్రులు కె. వెంకటస్వామినాయుడు, యస్. రంగారెడ్డి, యం. వి. కృష్ణారావుగారు కూడ వోడరువ భవనాలు చిఫ్ఫిక్రెటరీ అసెంబ్లీ రిజిస్ట్రారు శెక్రటరీ అసిస్టెంటు శెక్రటరీ హామమంత్రిప్పగారు వెంటవున్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యంగారు సభ్యులు కూర్చొనే హాలును, శెబ్బరి స్థిరగా ఏర్పాటను తనిఖీ చేశారు.

వివేకులరులు వారు కూర్చొనే స్థానాలకు కొన్ని ఆభివృద్ధులను సూచించారు. తిరువాతి మంత్రులు టిఫిన్ కగది, శాసనసభ్యుల కొత్తి హాస్టలు పరిశీలించారు.

రాజ్‌భవన్ వార్తలు

మద్రాసు, ఏప్రిల్ 15 గవర్నరుగారు రాయపురంలోని కన్నప్ప నాయనార్ కజగం వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు.

ఏప్రిల్ 18: మైలాపూర్ దాదీ హాల్లో రైటు ఆనరబుల్ వి ఎస్. శ్రీనివాసశాస్త్రి స్మారక ఉపన్యాసములను ఉపక్రమించారు.

రవాణాశాఖమంత్రి తనిఖీ

మద్రాసు, ఏప్రిల్ 14: రవాణా మంత్రి శ్రీ యు. కృష్ణారావు ఇవ్వాళ ఉదయం ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు కార్యాలయములను తనిఖీ చేశారు. కార్మిక ఫలహారశాలను, వైద్యశాలను చూసి కొన్ని నూతనవలు చేశారు.

ఆహార నేరాలు

మద్రాసు, ఏప్రిల్ 14 ఫిబ్రవరి 29 వ తేదీతో అంతమైన మాసార్థంలో రాష్ట్రంలో (సంటూరుజిల్లా మినహా) 611 కేసుల విచారణ ముగిసింది. ముద్దాయిలు అన్నిపక్షాలకు చెందినవారున్నారు. అర్థరూపాయినుంచి రూ. 300 ల దాకా జుల్మానాలు, 6 నెలల దాకా కారాగార శిక్షలు విధింపబడినవి.

డా॥ రాధాకృష్ణన్

మద్రాసు, ఏప్రిల్ 14 డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ ఇవ్వాళ ఉదయం విమానంలో బొంబాయినుండి ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంవద్ద వారికి పలువురు ఉద్యోగులు, అవధికార ప్రముఖులు, మిత్రులు స్వాగతి మిచ్చారు. డాక్టర్ రాధాకృష్ణన్ ఒకరోజు ఇక్కడవుండి బుధవారం ఉదయం బయల్దేరి ఢిల్లీ వెడతారు.

ఆంధ్ర జమైయ్యతుల్ ఉలేమా కార్యవర్గం

మద్రాసు, ఏప్రిల్ 14: రాష్ట్ర కేంద్ర శాసనసభల్లో ముస్లిములకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించుట గూర్చి పరిశీలించుటకు ఏప్రియల్ 18 తేదీన మచిలీపట్టణంలో డాక్టర్ మహమ్మద్ ఇస్మయిల్ బేగ్ గారి ఇంటివద్ద ఆంధ్రప్రాంతి జమైయ్యతుల్ ఉలేమా కార్యవర్గ అత్యవసర సమావేశం జరుగనుందని ఆధ్యక్షుడు మౌలానా వాలియుల్లాసాహెబ్ గారు ప్రకటిస్తున్నారు.

ముఖ్యనదుల నీటిమట్టం

మద్రాసు, ఏప్రిల్ 14: రాష్ట్రంలోని కొన్ని ముఖ్యనదులు, రిజర్వాయర్ల నీటిమట్టం ఇల్లావుంది:

ఏప్రియల్ 12: మెటూరు 85.2అడుగులు; తెరియార్ 24.15 అడుగులు; పాపనాశం 55.78 అడుగులు; గోదావరి 2.3 అడుగులు; ఏప్రిల్ 13: కృష్ణ 2.7 అడుగులు.

ఇంజనీరింగు వృత్తి ప్రాధాన్యం

మద్రాసు, ఏప్రిల్ 18: న్యాయవాదివృత్తి వైద్యవృత్తులవలె ఇంజనీరింగ్ వృత్తినికూడా గౌరవప్రదమైన స్వతంత్రవృత్తిస్థాయికి తేవడం అత్యావశ్యకమని ఇండియా ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూటు అధ్యక్షుడు శ్రీ యం యస్. తిరుమల అయ్యంగారు కమిటీ సభ్యుల గౌరవార్థం ఏర్పరుచు పబ్జ సందు సందర్భంలో నిన్న ఉద్ఘాటించారు.

ప్రారంభంలో శ్రీ ఏ ఆర్. నారాయణరావుగారు స్థానిక ఇన్‌స్టిట్యూటు అధ్యక్షులు అతిథులకు స్వాగతి మొసగి సభాసదులకు ఎరుకపరిచారు.

శ్రీ తిరుమలై అయ్యంగారు ఇంజనీరు ప్రభుత్వశాఖలలో ఉద్యోగ నిర్వహణంతో మాత్రం తృప్తిపడి వ్యవసాయంలోకి చాలదని, ఇంజనీర్ల వృత్తి సర్వతో ముఖమైన ప్రయోజనాలకు ఉపయోగపడుతుందే కారణము వి ఇంజనీర్లుగా సలహా ఇవ్వటానికి కొన్ని వైద్యేటు సంస్థలు ఏర్పడటానికి దోహదం కలగాలని ఇంజనీర్ల వృత్తి కూడా న్యాయవాద వైద్య వృత్తులతోపాటు స్వతంత్రమైన గౌరవవృత్తి యు కక్ష స్థాయికి రావటానికి అవకాశం కలగాలని ఆశించారు. మహా మహోన్నతమైన నిర్మాణాలకు కారకులను ఇంజనీర్ల శాసన సభలలో ప్రాతినిధ్యం ఉండాలని కూడా కాంక్షించారు. దిల్లార్ హుసేన్, (హైదరాబాదు) శ్రీ ఇ కే. గాంధీస్వామి (మైసూరు) గారు, కూడా ఇంజనీరింగ్ అభివృద్ధిని ఆశించారు.

కార్యదర్శి, యు. అనందరావు ధన్యవాదాలతో సభ ముగిసింది.

కడప జిల్లాలో క్షామ నివారణకు సహాయం

ప్రదేశ్ కాంగ్రెసు క్షామనివారణ సంఘం నుంచి 5 లక్షల విరాళం

కడప, ఏప్రిల్ 14 ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు క్షామ నివారణ కాంగ్రెసు అధ్యక్షులు కడప జిల్లా కాంగ్రెసు క్షామనివారణ సంఘాధ్యక్షులకు 5 వేల రూపాయల చెక్కు పంపించారు. ఆంధ్ర క్షామనివారణ సంఘం నుంచి యిప్పటివరకు 15 వేల రూపాయలు జిల్లా కలెక్టరు వారికి అందినట్లు తెలుస్తోంది.

ఖమ్మం మెట్టులో రాయలసీమ క్షామనివారణనిధి వసూళ్లు

ఖమ్మం మెట్టు, ఏప్రిల్ 10: రాయలసీమ క్షామనివారణనిధిని సేకరించుటకై ఖమ్మం మెట్టు పట్టణంలో ఏర్పడ్డ అన్నిపక్షముల ఐక్యకమిటీవారి కృషి ఫలితంగా ఈదివర విరాళములు వసూలు అయినవి.

శ్రీయుతులు మద్ది పిచ్చయ్య రు125, రావిళ్ళ శంకరయ్య 110, కుంచిన కృష్ణారావు 5, అర్వపల్లి రామనర్సు 5 10, ఇమ్మడిశెట్టి లచ్చయ్య 5, సుగ్గల లచ్చయ్య 2, కొణతంబొయిత్తయ్య 2, పెనుగొండ రామకృష్ణారావు 1, యల్లాప్రగడ కృష్ణమూర్తిగారు రు 1, ఇవిగాక వివిధ పాపులలో డబ్బాలు పెట్టి వసూలు చేసిన పైశం 55/- రూపాయిలు.

శ్రీ జమలాపురం శాంకిషన్ రావుగారు, వాల్గుమాసములు ప్రతి నెల 5/- లు చొప్పున యిచ్చుటకు వాగ్దానము చేసి ఏప్రిల్ నెల 5/-లు చెలించారు.

ఖమ్మం మెట్టు బట్టల వర్తకసంఘమువారు, ప్రతివారు నెల పరితీసుకు వేసి కోటా బట్టలయొక్క విలువపై వేయి రూపాయిలకు 5/-రూలు, రాయలసీమ క్షామనివారణ నిధికి యిచ్చుటకు తీర్మానించారు. ఈ విధంగా 550/- వసూలు అయినవి.

ఖమ్మం మెట్టు తాలూకా చేనేత పారిశ్రామిక సంఘంవారు ప్రతి నెల మగ్గమునకు రెండుఅణాల చొప్పున వసూలు చేసి, వాలుగు మాసములు, క్షామ నివారణ నిధికి సమర్పించటానికి తీర్మానించారు. ఖమ్మం మెట్టు తాలూకాలో పన్నెండువందల మగ్గాలు కలవు ఈ మగ్గాలపై వసూలు చేసే మొత్తం నెలకు నూటఏబది రూపాయిలు వస్తుంది.

ఇంకా వసూళ్లు జరుగుచున్నవి.

రాజాజీ మంత్రివర్గం: ముస్లింలీగు వైఖరి

మద్రాసు, ఏప్రిల్ 15. లెజిస్లేటివు అసెంబ్లీలో ముసిలీసుపార్టీ నాయకుడు జనాబ్ ఉప్పిసాహెబ్ ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారి అహ్వానమీద మద్రాసు వచ్చి నిన్న మధ్యాహ్నం వారితో సంప్రదింపులుజరిపారు చర్చలలో కమ్యూనిస్టులపట్ల ముస్లింలీగు విధానం గురించి ప్రస్తావన రాగా కమ్యూనిస్టులను ముసిలీగు ఎల్లా ఎదుర్కొంటూ వచ్చిందీ లీగే ముస్లిం జనసామాన్యానికి కమ్యూనిస్టులకు మధ్య అడ్డంగా నిలచిందీ ఉప్పిసాహెబ్ తెలియచేయగా రాజాజీ వారిని చాల మెచ్చుకున్నారట. ఇంకేమైనా ముస్లింలీగు పార్టీకి సంబంధించిన విషయాలు గూర్చి తెలుసుకోవాలంటే ఇండియన్ యూనియన్ ముస్లింలీగు అధ్యక్షుని నుండి తెలుసుకో వలసి వుంటుందని చెప్పి కలవు తీసుకొని వెళ్లారు.

కడపజిల్లాకు ఆంబ్యులెన్సుకారు

మద్రాసు, ఏప్రిల్ 14: కరువు ప్రాంతాలైన రాయచోటి, బద్వేలు, రాజంపేట తాలూకాలలో (కడప జిల్లా) వైద్యసదుపాయాలను ఏర్పాటు చేయడానికై గ్రామీణ ఆసుపత్రులకు చెందిన 2 అంబ్యులెన్సు కారును పై ప్రాంతాలకు తరలించడానికి ప్రభుత్వం అంగీకరించింది.

"స్వతంత్రవాణి" నూతన వార పత్రిక

మద్రాసు, ఏప్రిల్ 15: శ్రీ కాళిభట్ల వెంకటేశ్వరుగారు నిన్న చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటుఎదుట "స్వతంత్రవాణి" అనే పేరుగల తెలుగు వార పత్రిక పబ్లిషరుగ ప్రకటించుచున్నారు ఈ పత్రిక "బాల్ పెన్"లో ముద్రించబడుతుంది.

ఇండో కమర్షియల్ బ్యాంకి పనివారల యూనియన్

పై యూనియన్ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 11 వ తేదీ సా 4 గం. పెరియ మెట్టు యిందు వేపేరి హైరోడ్డులో జరిగి, యీ క్రింది సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ ఆర్. వి కృష్ణమూర్తి అధ్యక్షులు శ్రీ ఓ. వి. గోపాలకృష్ణన్ ఉపాధ్యక్షులు, కే. శ్రీనివాసన్, కే పి కృష్ణన్ జాయింటు సెక్రటరీలు, యస్, యస్. కుప్పుస్వామి కోశాధికారికను మరి 7 గురు కమిటీ సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు.

బావిలో అజ్ఞాతవ్యక్తి శవం

మంగళగిరి, ఏప్రిలు 6 అత్మకూరు మంగళగిరి మధ్య స్మశానములవద్ద యున్న బావిలో ఒక యువకుని శవము కనుగొనబడెను. పోలీసువారు పంచాయతీ చేసి శవమును పరీక్ష నిమిత్తము హాస్పిటలుకు పంపారు. ఇతను సవర్ణిసిది ఏర్పుగుఅయినది మరణించు కారణము తెలియవలసి వుంది. 5 అడుగుల ఎత్తు, సుమారు 20 ఏండ్ల వయస్సు వలుపురంగు క్రాపుతల కొనిక్కరు ధరించి ఉన్నాడు. (స్వ వి.)

శాసనసభలో ఆంధ్రరాష్ట్రం తీర్మానం

సభ్యుల ఆమోదంకోసం కమ్యూనిస్టుల యత్నాలు

నాగిరెడ్డిగారి ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 15 ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు తీర్మానమును కోస్తా శాసనసభలో తీర్మానం ప్రతిపాదించటానికి శాసనసభ్యులలో ఎక్కువ మంది ఆమోదం బడయటానికి యత్నాలు జరుగుచున్నవనీ, ఈ విషయంలో రాయలసీమ, తెలంగాణా ప్రజలలో ఏవిధాభిప్రాయాలు లేవనీ శాసనసభల కమ్యూనిస్టుపార్టీ నాయకులు టి నాగిరెడ్డిగారన్నారు.

యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంటు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం భారతి సమస్యలలో అంతర్భాగంగా వుండాలనే కోరుకుంటుందని కూడా నాగిరెడ్డిగారన్నారు.

రాయలసీమకు చెందిన కమ్యూనిస్టు శాసనసభ్యులు, ప్రభుత్వం తిలపెట్టిన విధి ప్రాంతాలకు మంచి చెడ్డలుగురించి, కృష్ణానదీ నీటిని ఆ ప్రాంతీయులకు ప్రయోజనపరచకుండా దక్షిణాదిని కలగురప్రాంతాలకు నీరివ్వడానికి ఉద్దేశించిన కృష్ణా - పెన్నారు ప్రాజెక్టు నిర్మాణాన్ని నిరోధించటానికి సమర్థమైన చర్యలను గురించి చర్చించేందుకు త్వరలో సమావేశం కానున్నారని కూడా నాగిరెడ్డిగారు చెప్పారు.

శాసనసభ స్పీకరు, డిప్యూటీ స్పీకరు పదవులకూ, కాన్సిలు అధ్యక్షుడు ఉపాధ్యక్షు పదవులకూ యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంటువారు పోటీ చేస్తారని నాగిరెడ్డిగారన్నారు.

రైతుల ఋణాలతగ్గింపు

మద్రాసు, ఏప్రిల్ 11: మద్రాసు రైతు ఋణ నివారణచట్టం 166 నెలల క్రితం, అంటే 1938 మార్చి 22 వ తేదీన అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి 1951 డిశెంబరు 31 వ తేదీ వరకు తగ్గింపు చేయబడిన ఋణాల ముత్తంచిలువ, రూ. 5,03,00,000లు. సుమారు 2,17,000 కేసుల విషయమై కోర్టులు తీర్పు చెప్పబడినవి. రూ. 10,45,000,000ల రైతుఋణాలు ఈ చట్టంకింద రూ. 5,42,00,000 లకు తగ్గింపబడినవి.

1951 డిశెంబరు 31వ తేదీతో అంతమైన మూడు మాసాల్లో సె, రూ. 1,87,000 ల ఋణాలు తగ్గింపబడినవి. రూ, 8,40,000 ల ఋణాలు రూ. 1,50,000 లకు తగ్గింపబడినవి. ఈ మూడు మాసాల్లో విచారణ ముగిసిన కేసుల సంఖ్య 465. విచారణలో ఉన్నవి 681.

కోర్టులు ప్రమేయంలేకుండా, రాజీ చేసుకున్న కేసుల సంఖ్య సు పై అంకెల్లో కలపలేదు.

1951 సెప్టెంబరు 30వ తేదీతో అంతమైన మూడు మాసాల్లో, విచారణ ముగిసిన కేసులసంఖ్య 506 కాదు,507. 1951 డిశెంబరు 16 వ తేదీ వార్తా సూచనలో 506 అని ఉదహరించబడింది.

పశువుల జబ్బులు

మద్రాసు, ఏప్రిల్ 12: ఫిబ్రవరి మాసంలో రాష్ట్రంలోని పశువులకు తగిలిన జబ్బులనుగురించి క్రింది ప్రటన చేసింది:

జనవరిలోకంటే ఈ మాసంలో ఎక్కువ పశువులకు అంటువ్యాధులు తగిలినవి. అందువల్ల ఎక్కువ పశువులు చనిపోవడంకూడా జరిగింది. జనవరిలో 245 సారు అంటువ్యాధులు తగిలగా 1084 పశువులు చనిపోయినవి. ఫిబ్రవరిలో 299 సార్లు వ్యాధులు తగిలగా 1375 పశువులు చనిపోయినవి.

పాదుడువ్యాధి (రిండర్ పెస్టు): జనవరిలోకంటే ఫిబ్రవరిలో యీ వ్యాధి వ్యాప్తంగా ఉంది. పశువులు కూడా ఎక్కువ చనిపోయినవి. కృష్ణ, కర్నూలు, అనంతపురంజిల్లాల్లో యీ వ్యాధి ఉధృతంగా ఉంది.

ఈ మాసంలో రాష్ట్రం మొత్తం మీద రక్తస్రావం, నోటికి, కాళ్లకు సంబంధించిన వ్యాధి తగ్గి రా అంటువ్యాధులనుండి 61,111 పశువులను రక్షించడం జరిగింది.

అంబవరం గ్రామంలో అగ్ని ప్రమాదం

కడప, ఏప్రిలు 10: బద్వేలుతాలూకాకు చెందిన అంబవరం గ్రామంలో యీ నెల 8 వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించింది, 15 గుడిసెలు పూరిగా కాలిపోయినవి చాలా నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది

యీ ప్రమాదంలో తమ సర్వస్వము కోల్పోయి నిరాశ్రయులై అల్లాడుతున్న పేద ప్రజలకు ప్రభుత్వం యింకకలప మొదలగునవి సప్లయిచేసి సహాయపడాలని ఆనందాశ్రమ పరిపాలన కర్త వి పిరభిద్రంగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆత్మకూరు గ్రామ మునసబ్ గడ్డివామికి నిప్పు

మంగళగిరి, ఏప్రిల్ 6: ఆత్మకూరు గ్రామములో గ్రామ మునసబుగారి తమ్ముడు సుమారు 2000ల విలువగల గడ్డివామిని గతం త్రియవిరోధి తిసిల చెట్టారి.

సంఘసేవాపన్ను వ్యాప్తికి కృషి

సేవాసమాజ సన్యాస సభలో గవర్నరు ఉద్బోధ

మద్రాసు, ఏప్రిల్ 14 సంఘసేవా కర్మయను వ్యాప్తంచేయుటానికి అనువరించవలసిన విధానములకు సంబంధించి అనువయంగుల అవసరమని ఆంధ్ర రాష్ట్రపాలకులు సేవాసమాజ సన్యాసుల సభలో ఉద్బోధించారు.

ప్రస్తుత సాంఘిక జీవనంలో ఏవిధ పరిణామాలు జరుగుచున్నవనీ, ఈ విషయంలో ప్రభుత్వ సంఘ సేవా సంస్థలు ఏర్పాటులు చేసిన సన్నాహ పథకాలు ప్రస్తుతం ఉన్నాయనీ గవర్నరు అభిప్రాయపడినారు. ఆ పథకాలు అందరికీ అర్థమగునట్లుగా, ముఖ్యులు, ప్రముఖ అధికార అధికారులు సూచిస్తారనీ, శ్రీమతి కామినీరాయగారు కూడా విచ్చేశారు.

అల్పాహార విందు అయినాక సేవా సమాజం సభలు సమాజం హాలులో పండిత గోపినుల బస్తా ఒక దానిని రాయలసీమ క్షుధార్తుల సహాయం నిమిత్తం గవర్నరుగారికి బహూకరించారు.

సేవా సమాజం తరఫున మిసెస్ కృష్ణవాలాగారు గవర్నరు గారికి స్వాగతి మొసగగా వారి అధ్యక్షతన క్రింద సంఘకార్యములు విస్తరణ చేందుటకు అవకాశం కలుగగలదని ఆశించారు.

సాంఘిక సేవ తర్పీదు

శ్రీ బి గోపాలరెడ్డిగారు భారతి సేవాసంఘం మదరాసుశాఖ అధ్యక్షులు గవర్నరుగారు తమ సంఘాధ్యక్షుపదవిని స్వీకరించినందుకు వందనములు తెలిపి సాంఘిక సేవాపరులను తర్పీదు చేయుటకు ఒక పాఠశాల స్థాపించుట అవసరమని సంఘసేవా కార్యకులు ప్రభుత్వంకూడా తగు ప్రోత్సాహం యివ్వాలని కోరారు. రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పడినందున గవర్నరు గారికి కొంత తెలిపి కలిగియున్నదని వారికి సంఘసేవా కార్యములకు కొంత కాలమును ప్రత్యేకించవచ్చునని చెప్పారు.

గవర్నరుగారు సన్మానాలకు కృతజ్ఞతను తెలిపి సేవాసమాజం పిల్లలు యిచ్చిన ధాన్యవిరాళమునకు వందనములు తెలిపారు సేవాసమాజంచేసున్న కార్యములను మెచ్చుకొంటూ హీనస్థితిలో నుండేవారందరిని ఉద్ధరించటానికి ఎన్ని సాంఘిక సేవాసంస్థలున్నప్పటికి చాలదని ప్రజలు స్వయం కృషిమీద ఆధారపడి, తమస్థితిని బాగుపరుచుకొనే భావంకలిగితే యీ కార్యము కొంత తేలికయగునని చెప్పారు. ప్రతివారు స్వకీయమీద ఆధారపడడం అలవరుచుకోవాలి. సంఘసేవలో సమాజ విద్యకూడా విశేష ప్రాముఖ్యం వహించగలదు. ప్రజలు విద్యావంతులైతే సంఘస్థితి తనిచ్చగా బాగుపడుతుందని కూడా వారు ఉద్ఘాటించారు. పట్టణాలలో ఉన్నతజాతి వారి స్థలాలను పరిశుభ్రముగా నుంచుటకు పనిచేసే పాకీవారు మున్నగు హీనజాతుల వారు తమ నివాస ప్రాంతాలను శుభ్రముగా నుంచుకొనేలాగున వారికి కావలసిన సలహాలను సహాయమును సంఘ సేవాపరులాసగకలరు. విదేశాలనుండి వచ్చి భారతదేశాన మారుమూలలలో సంస్థలను ఏర్పాటు చేసుకొని ప్రజలకు సహాయ పడుతున్న మిషనరీల శ్రద్ధాసక్తులను మన సాంఘిక సేవకులు అలవరుచుకొని పని చేయవలెనని గవర్నరుగారు హితబోధ చేసినారు.

డా॥ యు. కృష్ణరావుగారి ధన్యవాదాలతో సభ ముగిసింది.

రేడియో

ఏప్రిల్ 17 గురువారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు (ఎ) వరకు ఆంగ్లమున వా॥ మం 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 చిత్రవాణి

సా॥ 5 30 ఎస్. జానకిరావు (గాత్రం) 5-50 పి. రమణయ్య సారంగి 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణం 6-20 గీతమంజరి (బి) 6.30 గ్రామస్థుల కార్యక్రమం దశరథరామ (భజనపాట) విశేషాల వ్యవసాయోపయోగ దరణ ప్రకటనలు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7.30 సంగీత కచేరి 7-45 ఆర్కెస్ట్రా "మేమదూరా" 8 అత్మ వంచన (నాటిక) బుర్రకథలు 9 ఆంగ్లమున వా॥ 9-15 గీతావళి టి. వి మద్రాసు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30 ఎస్ విశ్వనాథం (గాత్రం) 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 కె ఎస్ కె (గాత్రం) 1 మహామండలి హెచ్ ఎస్ వి (ప్రసంగ) మాతావుతులు రేణుకా పరశురాములు (ప్రసంగం) కుటుంబనులు (ప్రసంగం) హారతి 1.30 గీతమంజరి 1-40 హిందీలో వా॥ 1.50 గానమంజరి 2 తమిళమున వా॥ 2-10 హిందీపాఠము 2-30 కుమార యుగేంద్రకృతులు 2-40 మద్రాసు (బి) వరకు మద్రాసు (బి) వరకు 4-30 పాశ్చాత్య సంగీతం

సా॥ 5-30 వి. కె కన్నయ్య నాదస్వరం 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వా॥ (ఆంగ్లమున) 6-20 రాజం పైద్యనాథన్ (గాత్రం) 7 హారికెట్ 7-15 తమిళమున వా॥ 7-30 పాడుచున్నం నోక్కిం (ప్రసంగం) 7-45 మద్రాసు (బి) వరకు 8-15 రాజమాణిక్యం పిళ్లై వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 నేటి సంగీతం (ప్రసంగం)

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) 7-30 మద్రాసు (ఎ) వరకు

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరకు 1 గీతమాలిక 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గానమంజరి (బి) 1-50 తెలుగున వా॥ 2 చిత్రవాణి విద్యార్థులకు 2-10 హిందీపాఠము 2 30 మద్రాసు (ఎ) వరకు 4 ఏ మాదిరిక్యాపిడూర్ (గాత్రం) 4-30 మద్రాసు (ఎ) వరకు.

సా॥ 5.30 మద్రాసు (ఎ) వరకు 6-20 పిల్లల దసం పిల్ల (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం దశరథరామ (భజనపాట) విశేషాల వ్యవసాయోపయోగ దరణ ప్రకటనలు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి పాత్యవుత్తకము (ప్రసంగం) 7-45 గీతమంజరి (బి) తమిళదేశ జానపదగేయాలు 8-15 మద్రాసు (ఎ) వరకు 9 30 ఎ. రామమూర్తి (గాత్రం) 10 సినిమా పాటలు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 జ్ఞానాయుడు 7-25 సితార్ జపిర్ లతిక్ 8 ఆంగ్లమున వా॥ 8-15 భజన్ మాటిక్‌రావ్ 8-30 క్యాట్ ఆఫ్ ఫ్రీ యుల్ పొన్నే 9 ఉర్దూలో వా॥

మ॥ 12-30 తకిరపకేగానే 12-50 మహారాష్ట్రమున వా॥ 1 శ్రీ పంసార్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి 1-50 తెలుగున వా॥

సా॥ 5 30 దాలపనోరం వింత జీవరామలు వాలు చిమకిత కరిం అక్కయ్య దాలగోపి 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు 6-15 సితార్ జపిర్ లతిక్ 6.30 భజన మాటిక్ రావు 6-45 గ్రామసీమ మాటామంతి 7 తెలుగున వా॥ 7-15 గ్రామ సీమ కాలయపేలని నాటిక (రావూరి వేణుగోపాలరావు) నాదస్వరం (బి) విశేషాల మార్కెట్ రంగు వాతావరణం 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 పద్మాసి సైనిక టేకప్ (ప్రసంగం) 8-30 పై యుల్ పొన్నే (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9.30 మీదుగోరిన పాటలు (బి).

క్రీడా రంగం

ఆగాఖాన్ హాకీ టూర్నమెంటు

బొంబాయి, ఏప్రిల్ 14 తాత్కాలికంగా జరుగు పేటి పాయింటు కౌలం ఇక్కడ జరిగిన ఆటలలో కలకత్తా పంజాబ్ స్పోర్ట్సు కలబ్‌ను ఓడించి ఆగాఖాన్ హాకీటూర్నమెంటు ఫైనల్‌లో ప్రవేశించారు తొలి జట్టు 2 గోల్సు కలకత్తా జట్టు ఒక గోలు చేశారు.

జాతీయ షూటింగ్ పోటీలు

కలకత్తా ఏప్రిల్ 12. పశ్చిమ్ బంగ ప్రదేశ్ అఖిల భారత షూటింగ్ టూర్నమెంటులో దక్షిణ కలకత్తా రైఫిల్ క్లబ్ "బి" జట్టు టీమ్ ఛాంపియన్ షిప్ గెలిచారు. దక్షిణ కలకత్తా క్లబ్ విజయానికి జాతీయ ఛాంపియన్ సురేష్ చౌదరి, పి. కె. బోస్ పాయ్, బి. కె ఘోష్, ఎస్. పి

అప్పులు

1 నుంచి 12 లక్షలవరకు లభించును. ప్రత్యేకమైన బట్టల పరిశ్రమల, షేర్ల, ఆస్తి, నగల, బాసుగి వస్తువులను వ్యాపార సంస్థల లేక సెక్యూరిటీలమీద ఇవ్వబడును.

వివరములకు వ్రాయండి:
P. O Box No 2589,
Bombay - 14

మద్రాసు ఆఫీసు
5/149, బ్రాడ్వే, జి. టి. మద్రాసు.

సైకిళ్లు కొనండి

కొత్త సైకిళ్లను నెలకు ధరలకు వాయిదాల పద్ధతి మీదకొనండి. పరిశీలించండి. 1952 ఏప్రిల్ 30 లోగా మీ ఆర్డరు యిచ్చి ఈ అపూర్వావకాశమును వినియోగించండి సైకిళ్లు ఈ గుడి తిగ్గింపు ఆకర్షకాలను పొగొట్టుకొనవద్దు. మొదట 25% కలెంచి మిగతా సొమ్ము అయిదు సెలవరి వాయిదాలలో చెల్లించవలెను.

హింద్ సైకిల్	...	రు. 155/-
ఇంగ్లీష్ ,,	..	రు. 185/-
ఫిలిప్స్ ,,	..	రు. 235/-
హెర్క్యులెస్ ,,	..	రు. 245/-
బి. ఎస్. ఎ ,,	...	రు. 268/-
రాలీ ,,	...	రు. 865/-

మరుకు కావలసిన సైకిళ్లకు వెంటనే వర్తరివ్వండి. మీ పూర్తి అడ్రెసు, దగ్గరి రైల్వే స్టేషన్ వ్రాయండి. కొత్త డిటాచబుల్ సైకిళ్లు ట్యూబులతో కొత్త సరకులు గ్యారంటీ యివ్వబడినవి సరకులు ప్రకారం వెంటనే వెలిపరీ ఇవ్వబడును, రైల్వే రసీదులు పంపబడుచున్నవి.

MIDLAND
TRADING Co. Ltd
P. Box 16605, Calcutta 4.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్,
విజయవాడ.

నీజను డిపాజిట్లు

హెడ్ ఆఫీసులోను, బ్యాంకు బ్రాంచీలలోను, సీజను డిపాజిట్లు తీసుకుంటి తొమ్మిది నెలలవరకు గూ. 100/- లు అంతకు పైన అంగీకరించబడును. సంవత్సరమునకు నూటికి గూ 4—8—0లు కొప్పున వడ్డీ యివ్వబడును.

మ. సూర్యనారాయణ,
మేనేజింగు డైరెక్టరు

32 సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)
సర్వమేహచర్మరోగ నిపుణులు
కుష్ఠు, బొల్లి కిగ్యారంటీచికిత్స
కీలుగు, ఉపదంశము
రెడ్డి అండ్ కో., గోపాలపురం
(వేయాణుకు మాగో జిల్లా)

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street, Madras.

'కాశ్మీరు ప్రజల నిర్ణయం సడలదు'

ఇండియాలో చేరే విషయమై షేక్ అబ్దుల్లా ప్రకటన

జమ్మూ, ఏప్రిల్ 12 "భారత దేశంలో చేరడానికి కాశ్మీరు ప్రజలు నిశ్చయించారు. ఈవిషయం ఏనాటికీ మార్పు చెందదు కాశ్మీరు గాంధీజీ బోధించిన లౌకిక ప్రజాస్వామ్యానికి ఎటి పరిస్థితులలోను భంగం కలుగనీయదు కూడా" అని కాశ్మీరు ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేటిరాత్రి ప్రకటించారు.

వైశాఖ దినోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు:-

"క్రిందటి గురువారం రణవీర్ సింగ్ పురంలో నేను చేసిన ప్రసంగం పత్రికలలో ప్రచురితమైంది. దానిలో తప్పులేమీలేవు. అయినా కాశ్మీరు శత్రువులు ఆ ప్రసంగంలో కొన్ని విషయాలను ఆధారం చేసుకుని తమ ప్రయోజనాలు సాధించుకోవడానికి ప్రయత్నించవచ్చు. విదేశాలలో పరస్పర సంఘర్షణలో ఉన్న వివిధ శక్తులు కాశ్మీరుఇంకా మారంగా ఉండాలి. ముఖ్యంగా పాకిస్తాన్‌లో మతివాదాన్ని బహిరంగంగా పే ప్రోత్సహించవలసివస్తున్నది. కాని ఇండియాలో సెక్యూలర్ ప్రభుత్వం ఏ విధంగా ఉన్నామతవాదాన్ని నిర్మూలించడానికే ప్రయత్నిస్తున్నది. కాశ్మీరు నాలుగో శతాబ్దం ఇండియాలో చేరడానికి లౌకిక రాజ్యాంగం ఆమోదించడానికి నిశ్చయించింది. వాస్తవ పరిస్థితులను విస్మరించకుండా వివేకంతో కాశ్మీరు వ్యవహరించినవారే ఈ ఉభయ దేశాల మధ్య బంధాలు దృఢం కావలవు.

"మనభారత రాజ్యాంగ నిర్మాతలైన నెహ్రూ, గోపాలస్వామిఅయ్యంగార్, ఆజాద్, పటేల్ గారలు ఎంతోదూరం ఆలోచించినమీద కాశ్మీరుకు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వడానికి, తన ఇచ్చవచ్చిన రాజ్యాంగం నిర్మించుకునే హక్కు కాశ్మీరు ప్రజలకు ఇవ్వడానికి నిశ్చయించారు.

"ఈనాడు కాశ్మీరు ఎంతటిప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నదీ భారత దేశంలోని కొన్నివర్గాలవారు గుర్తించడంలేదు.

ఇండియా, కాశ్మీరుల మధ్య బంధాలు దృఢతరం చేయడము, లౌకిక రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించడము కాశ్మీరుప్రభుత్వము ప్రజలవిధి."

శ్యామప్రసాద్ ముఖర్జీ విమర్శ

కలకత్తా, ఏప్రిల్ 12. "కాశ్మీరులోని మహమ్మదీయులందరి ప్రాణాలు ఒక్కవ్యక్తిపై (షేఖ్ అబ్దుల్లాపై) ఆధారపడి ఉన్నాయనడం భాగ్యలేఖరహితమైన వ్యాఖ్య. పైగా ఒక దేశమంతటిపైనా అవిశ్వాసం ప్రకటించినట్లవుతుంది కూడా" అని డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ పేర్కొన్నారు.

రణవీర్ సింగ్ పురాలో షేఖ్ అబ్దుల్లా చేసిన ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు. "భారత రాజ్యాంగం అన్ని మతాల వారికి, తెగలకుల వారికి సమానమైన రక్షణ కల్పిస్తున్నది ఇండియాలో ఎతివాద విజృంభణ కాశ్మీరు ప్రజలకు ఆందోళనకరంగా ఉన్నదని అబ్దుల్లా అన్నాడు. ఇది పాకిస్తాన్‌కు మాత్రమే మేలు చేకూర్చగల ప్రకటన. దీనివల్ల అబ్దుల్లా మనస్తత్వం బోధపడుతున్నది.

జనసంఘ నాయకుని అధిక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12: అఖిల భారతీయ జనసంఘ కార్యదర్శి శ్రీమాలి చంద్రశేఖర్ ఇలా ప్రకటించారు.- "షేఖ్ అబ్దుల్లా ప్రకటన రాజనీతికి కూడా విరుద్ధమైనది. స్వాతంత్ర్యం పనుపార్థశాంతిరం ఇండియా లో మరి ప్రపంచంలేని రాజ్యాంగం పెల్ల కొల్పడానికి భారతీయులు విశేషమైన త్యాగాలు చేశారు. వారిలో కోట్ల మంది మహమ్మదీయులు గురక్షితంగా ఇండియాలో జీవించ గిలుగుతున్నప్పుడు ఇంకా లక్షలమంది కాశ్మీరు ముస్లిములకు అపాయం ఉన్నదనడం అసమంజసమైనది. కాశ్మీరు సమస్య భారతదేశ అంతర్గత సంబంధించినది కాని ఒక పార్టీకి సూత్రకు సంబంధించినదికాదని అబ్దుల్లా గుర్తించవలసి ఉన్నది

శ్రీ అశోక్ మెహతా విమర్శ

బొంబాయి, ఏప్రిల్ 12. సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతా ఇలా ప్రకటించారు.- "కాశ్మీరు సమస్య భారతదేశంలో కొల్పోల్పబడిన లౌకిక రాజ్యాంగానికి ఒక సవాలు. అందువల్ల కోటలకొలది భారతీయులు ఈ సమస్యపట్ల శ్రద్ధకలిగి ఉన్నారు. లౌకిక రాజ్యాంగం అమలు పరచడం కేవలం ఒక పక్షానికి కాని ఒక వర్గానికికాని చెందిన సమస్యకాదు ఈ కృషికి అబ్దుల్లా, కాశ్మీరు ప్రజలుకూడా తోడ్పడాలి. అంతేకాని, ఇండియాలో అటి రాజ్యాంగం సంపూర్ణంగా నెలకొల్పడం జరిగిన తరువాతనే ఇండియాలో చేరతానడం వాస్తవ పరిస్థితులను గుర్తించక పోవటమే."

కావలెను

పైకిలూరుకులో (కృష్ణాజిల్లా) నూ ఆంధ్రదినిక, సచిత్రవార, భారతి నూ పత్రికలను వారి స్వంతిబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజంట్లు కావలెను

మేనేజరు, ఆంధ్రపత్రిక.

మాస్కోలో ఆర్థిక మహాసభ సమాప్తి

22 దేశాల ప్రతినిధులతో ప్రత్యేకసంఘం ఏర్పాటు

మాస్కో, ఏప్రిల్ 12: అంతర్జాతీయ వ్యాపారానికి ప్రోత్సాహం కల్పించే నిమిత్తంగా మాస్కో ఆర్థిక సభ ఈ చివరి రోజున ఒక సంఘాన్ని 22 దేశాల ప్రతినిధులు సభ్యులుగా ఎన్నుకొన్నది ఇందులో ఇండియా, పాకిస్తాన్, జపాన్‌లకుగూడా సభ్యత్వంవుంది.

ఈ కమిటీని ఏర్పాటు చేయడానికి గాను ప్రతిపాదితమైన తీర్మానానికి ఒక సవరణ వచ్చింది. ప్రపంచ వాణిజ్యం పరస్పరత్వం ప్రాతిపదికగా జరగాలి. అదీకాక తనకు పడివున్న దేశాల పారిశ్రామికాభివృద్ధికి అయిన అవసరాలను ముఖ్యంగా గుర్తించాలి అని ఈ సవరణ కోరుతున్నది. సభవారు ఈ సవరణను ఆమోదించారు.

మాస్కో సభ ఈ చివరిరోజు సమావేశం భారతి ప్రతినిధి శ్రీ లాల్ చంద్ హీరాచంద్ అధ్యక్షతను జరిగింది. సభవారు ఈ సవరణను ఏకగ్రీవంగా ఆమోదించినా అందరికి తృప్తిని కలిగించిందని ఆయన అన్నారు. సర్వప్రపంచమున్నూ, తమ ఆర్థికాభివృద్ధికి తోడు పడుతుందన్న భావాన్ని దరిని దేశాలు ఇందువల్ల పొందగల్గాయని కూడా ఆయన ప్రకటించారు.

ఈ సభవారు ఎన్నుకున్న 22 రాజ్యాల కమిటీకి భారతి ప్రతినిధిగా ప్రొఫెసర్ డి. పి. ముఖర్జీ ఎన్నుకోబడినారు. ఈయన లక్నో విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రాధ్యక్షుడే. ఇక ఈయన ఈ సభనుగూర్చి చెప్పిన కొన్ని విషయాలను మాస్కో విలేకరి గెజెట్ ప్రకటించింది అవి ఇవి (1) ప్రపంచ వాణిజ్యాన్ని విర్బంధాల్లో పెట్టడం ప్రపంచ ప్రజలు ఎవ్వరికి ఇష్టంలేదని ఈ సభ తేల్చింది. (2) వర్తక వాణిజ్యాల అభివృద్ధివల్ల ప్రజానీకం జీవితి ప్రమాణాన్ని పెంచడం వీలు అవుతుందని, అంగుకు ఇది ఒక మార్గమని, ఈ సభవల్ల అర్థమైంది. (3) ఈ సభను జరపడంవల్ల అనేక అనుమానాలు, దురభిప్రాయాలు తొలగి దక్కని మనస్థితి ఏర్పడడానికి పునాదికాలం ఏర్పడింది. (4) ఈ సభ జరిగినందువల అనేక రాజ్యాలు అనేక రాజ్యాలతో వర్తకం నిమిత్తం కాంట్రాక్టు వ్రాసుకున్నాయి. ఈ కాంట్రాక్టులు ఇలాగే పాడిగింపబడితే, ప్రపంచ వాణిజ్య స్వరూపమే మారిపోతుంది.

ఫ్రాన్సునుండి ఈ సభకు వచ్చిన బెర్నార్డ్ డిప్లాస్ అనే ఆయన, తన దేశం వర్తకులు చైనాతో, తూర్పు జర్మనీతో పోలియట్ యూనియన్‌తో ఒక్కొక్క ఒప్పందం చెప్పున మూడు బార్టరు ఒప్పందాలు చేసుకున్నట్లు నేడు చెల్లడిచేశారు. చైనాతో వీరు చేసుకున్న ఒప్పందం ప్రకారం ఇరు దేశాలవారు రెండో 40 లక్షల పౌండ్ల మేరకు వర్తకం జరుపుకునే పూర్వకాలం వుంది. బ్రిటిష్ వర్తక వ్యవస్థలు చైనాతో చేసుకున్న వర్తక సమాధానం మీద లార్డ్ బాయిడ్ ఓర్ సంతకం చేశారు. చైనా తిరిగిన వాన్‌హాన్ చెన్ ఈ పత్రంమీద సంతకంచేశారు. ఈ ఒప్పందాన్ని బట్టి బ్రిటిష్ వస్త్రాలు, ఎక్కువగా చైనాకు ఎగుమతిచేస్తుంది చైనా టీకిలబదులు బొగ్గు, వ్యవసాయక పదార్థాలు బ్రిటన్‌కు ఎగుమతి చేస్తుందని భావించబడుతున్నది. చైనాతో నేగాక బ్రిటిషువర్తకుడు తూర్పు జర్మనీ, రుమేనియాలతోగూడా సమాలోచనలు ప్రారంభించి, ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తున్నది. మొత్తం ఈ సందర్భంలో 16 మిలియన్ పౌండ్ల వ్యాపారానికి కాంట్రాక్టులు కుదిరివున్నట్లు లార్డు బాయిడ్ ఆర్ వల్లడించేసారు.

చైనావ్రాసుకున్న కాంట్రాక్టులు

ఈ సభలో చైనా మొత్తం అన్ని దేశాలతోనూ కలిపి 160 మిలియన్ల డాలర్ల వ్యాపారం జరిగే కాంట్రాక్టు వ్రాసుకున్నట్లు తెలుస్తున్నది. బ్రిటన్ ఫ్రాన్సు దేశాల వర్తకులేగాక, స్విట్జర్లాండు, నీలోను వర్తకులుగూడా చైనాతో ఒప్పందాలు చేసుకున్నట్లు కొంతమంది పరిశీలకులు చెబుతున్నారు. ఇప్పుడు చైనా, హాలండు, బెల్జియం, ఫిన్‌లాండు, ఇటలీ మొదలైనదేశాల ప్రతినిధులతో గూడా వర్తక సమాలోచనలు జరుపుతున్నట్లు, ఇవి త్వరలో సమాప్తమై, ఒప్పందాలు కుదురుతున్నట్లు తెలుస్తున్నది ఈఅన్ని ఒప్పందాల ప్రకారం చైనా ఎట్లా లేదన్నా 80 మిలియన్ల డాలరమొత్తములను ఇతర దేశాలకు ఎగుమతి చేయగలదని, అంతే మొత్తం పదుకులను దిగుమతి చేసుకోగలదని వ్యక్తం అవుతున్నది.

దేవిస్ ప్రసంగం

బ్రిటిష్ ప్రతినిధివర్గం తాలూకు సభ్యుడు హెర్బర్ట్ దేవిస్ మాస్కో రేడియోలో ఈ సభనుగూర్చిన ప్రకటనలో రష్యా పశ్చిమ రాజ్యాలను భాగిగు చేయడం లేదన్న విషయాన్ని ఈసభ స్పష్టంగా ఖండిస్తున్నదని అన్నారు తాను పూర్వం ఇరువురికు చూచినప్పటికంటె, మాస్కోలో ఇప్పుడు చాలా మార్పు కన్పిస్తున్నదని, ప్రజలు హాయిగా వున్నట్లు కన్పిస్తున్నారని, కొన్ని విషయాలు ఎక్కువ వెలవారు కన్పిస్తున్నాయని, ఇదంతా ఇచ్చట ప్రజలకు కనుగుణం ఎట్లా పెరిగింది రూపిస్తున్నదని వివరించారు.

'పత్రికా పరిశీలన సంఘం ఏర్పడాలి'

పత్రికా రచయితల మహాసభ తీర్మానాలు

కలకత్తా, ఏప్రిల్ 13: శ్రీ యం చలపతిరావుగారి అధ్యక్షతను సమావేశమైన అఖిల భారత పత్రికా రచయితల మహాసభలో యీ క్రింది ముఖ్య తీర్మానములు చేయబడెను

పత్రికా సంస్థల వ్యవహార పరిస్థితులను పరిశీలించడానికి ఇండియా ప్రభుత్వము ఒక పరిశీలన సంఘమును నియమించవలెను. ఈ పరిశీలన సంఘానికి పత్రికలలో పనిచేయు పత్రికా సంపాదకుల ఉపాధ్యాయులను వారిఉద్యోగవిషయమైన ప్రతిఫల పదుపాయ పొకర్యములను ఆధునిక ప్రజాక్షేమాదాయక ప్రభుత్వము కలుగ చేయవలసిన రీతిగా కలుగచేయవలెను.

వృత్తిసంఘము చట్టము క్రింద యీ పత్రికా రచయితల సభను ప్రస్తుతము రిజిస్టరు చేయ వక్కరలేదు.

రెండు రోజులు జరిగిన సభను ముగిస్తూ చలపతి రావుగారు పత్రికా రచయితలందరూ ఏకీభవించి పని చేయాలని హెచ్చరించారు

5 లక్షలు నిధి వసూలుచేయాలి

పత్రికా రచయితల మహాసభకొరకు 5 లక్షలు నిధిగా వసూలు చేయాలని ఒక తీర్మానము చేయబడింది

కోటంరాజు రామారావు గారి హెచ్చరికి

పత్రికా సంస్థల పరిశీలన కమిటి త్వరలో నే నియమింప బడగలదనియు ఆ కమిటికి నివేదించు నిమిత్తమై అవసరమైనవి విషయపరిశీలనములు పన్నింటిని సేకరించి ఉంచవలెనని హెచ్చరిస్తూ కోటంరాజు రామారావుగారు సభలో ఉపన్యసించారు. పత్రికా రచనలో నుంచి విద్యా శిక్షణము ఏర్పాటు చేయవలెనన్నారు.

జనసమారకు విదేశాల్లో గిరాకీ తగ్గుదల

మహా వీరత్యాగి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13: ఇండియా జనసమారకు ఇతర దేశాలలో గిరాకీ కొంత తగ్గడానికి దాని మీద భారతి ప్రభుత్వం విధిస్తున్న పన్నుకోత, కారణాలు వేరే వున్నాయని భారతి ఆర్థికశాఖ సేట్ మంత్రి శ్రీ మనోవీర త్యాగి నేడు స్పష్టంచేశారు.

ముఖ్యంగా అమెరికాలో అనవసరమ ఈ గిరాకీ కొంత తగ్గినట్లు కన్పించింది. అందుకు కారణం ఎప్పుడు అమెరికాకు ప్రత్యేకంగా ఒకరకమైన వారగుడ్డ కావలసి యున్నందువల్ల అట్లా జరిగిందని, ఆ గుడ్డ ఇండియా లో తయారు కావడంలేదని, ఆ గుడ్డకు మనవాళ్ళ తక్కిన అన్నిరకాల వారవస్తువులకు గిరాకీ మామూలుగానే వుంటున్నదని ఆయన వివరించారు.

కొంతమంది ఈవిధంగా విషయాన్ని తల్లక్రిందులుచేసి అపప్రచారానికి దిగడాన్ని శ్రీ త్యాగి తీవ్రంగా ఖండించారు. ఇందువల్ల, ఈ ప్రచారం లేవదీసినవర్గాలకు నష్టంకల్గితాకలవచ్చును. గాన జాగ్రత్తగావుండవలసిందనిఆయన వారిని హెచ్చరించారు.

పాకిస్తాన్ జనసమార

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 ఇండియాకు ఎగుమతికి గాను కొత్తగామరో 8 లక్షల 12 వేలబేళ్ళ జనపనారకోటాను పాకిస్తాన్ ప్రకటించింది. దీనితో ఇండో పాకిస్తాన్ వర్తకసమాధానం క్రింద ఇండియాకు చేరవలసివున్న 86 లక్షల బేళ్ల పరకు చేరినట్లు అవుతుంది.

బరంపురం, ఏప్రిల్ 10: అఖిలాంధ్ర సహకార మహాసభ శ్రీ వి. వి. గిరిగారి అధ్యక్షతక్రింద యిక్కడ యీ నెల 26,27 తేదీలలో జరుగును.

డిటెన్షన్ ఉత్తర్వుఉపసంహరణ

మదరాసు, ఏప్రిల్ 14: మద్రాసు నగరానికి చెందిన శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యశర్మపై డిటెన్షన్ ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించుకున్నది.

మాస్కో సభకు వెళ్లి వారి వ్యాపార ఒప్పందాలు

మాస్కో, ఏప్రిల్ 14. మాస్కో ఆర్థిక సభకు హాజరైన బ్రిటిష్ ప్రతినిధి వర్గం, చైనా, రష్యా, తూర్పుజర్మనీలు మేనియా, పోలాండ్ వేకియా, బల్గేరియాలతో 28 మిలియన్ పౌండ్ల మొత్తం లేదాలను కుదుర్చుకోగల్గిందని బ్రిటిష్ కార్మికపక్ష పార్లమెంటు సభ్యుడు నీడ్మ్ సిల్వర్ మన్ వల్లడించారు

ఫ్రాన్సుతో వ్యాపారసంబంధాలను నెలకొల్పుకోడానికి రష్యన్లు అత్యాసతో తన్నాహాన్ని ప్రదర్శించినట్లు ఫ్రెంచి ప్రతినిధులలో ఒకరైన పాల్ బాస్టిడ్ అన్నారు తూర్పు ఐరోపాలో వ్యాపారాదిక సంబంధాలను వృద్ధిచేసుకోడానికి గాను పారిస్‌లో ప్రత్యేకంగా ఒక కార్యాలయాన్ని ప్రారంభించడానికి కూడా తాము ఆలోచిస్తున్నట్లు ఆయన వెల్లడిచేశారు మాస్కోలో అంతా మమ్మల్ని ఆదరించారు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా మేము మా యిష్టం వచ్చిన అన్ని ప్రదేశాలను చూచాం. అయితే ప్రజలకు ఫ్రెంచి భాష రావడంవల్ల వారితో మాట్లాడ్డం సాధ్యం కాలేదు అని ఆయన పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ప్రతిపక్షంగా వామపక్షాల వ్యవహారం

గాడ్గిల్ అభిప్రాయం

బొంబాయి, ఏప్రిల్ 18 దేశంలో ఉన్న వామపక్షాలు బాధ్యతాయుత ప్రతిపక్షాలుగా వ్యవహరించలేవని కేంద్ర పబ్లిక్ వర్కుల్ మంత్రి ఎన్ వి. గాడ్గిల్ నేడు యిక్కడ సమర్థించారు

ఇక్కడ ఒక విలేకరితో మాట్లాడుతూ సంవత్సరం సందర్భమున జరిగిన సభలో ఉపన్యసిస్తూ మంత్రి ఇలా అన్నారు సబ్సిడీని అపుచేయకపోతే ఈ సబ్సిడీ చెల్లించడానికి గాను 90 కోట్ల రూపాయలను పన్నుల హెచ్చింపుద్వారా భారతిప్రభుత్వం సేకరించాల్సి వచ్చేది ఇట్టి చర్య భారతదేశ ఆర్థికవ్యవస్థను తారుమారు చేసేది. మద్యపాన నిషేధాన్ని రద్దుచేసి అందువల్ల వచ్చిన ద్రవ్యాన్ని ఆహార ధాన్యాల ధరలు తగ్గించడానికి ఉపయోగించాలని కొందరు సూచిస్తున్నారు. కాని యిది పాపం చేసి మోక్షం సాధించినట్లు వుంటుంది.

ఇటీవల ధరలు తగ్గుచూపడం సంతోషదాయకము. చాలావరకుప్రభుత్వ విధానంవల్ల నే ధరలు తగ్గాయి. ఆహార ధాన్యాల ధరల పెరుగుదలవల్ల ప్రజలకు కలిగిన కష్టాలు యిప్పుడు మార్కెట్లలో యేర్పడిన మాంద్యములవల్ల కొంతవరకు తగ్గుతాయి. ఈమాంద్యం తమకు లాభకారి అని కొలుకు మేణా వ్యవసాయదార్లు తెలుసు కొంటారు. అప్పుడు సేకరణ ధరలు తగ్గించడానికి తగిన కారణం వుంటుంది. ఈ మాంద్యములవల్ల యేర్పడిన పరిస్థితిని ప్రభుత్వంవారు జాగ్రత్తగా కనిపెట్టి వున్నారు. ఉత్పత్తి తగ్గడానికి నిరుద్యోగం హెచ్చడానికి ప్రభుత్వం యింతమాత్రమూ అంగీకరించదు. ప్రజలు అతురత పెందరగూడదు. ఒక్కసారిగా పరిస్థితులు సంపూర్ణంగా మారుతాయని ఆశించ కూడదు. మార్పు క్రమేపీ జరిగితే ఫలితాలు శాశ్వతంగా వుంటాయని ప్రపంచచరిత్ర ఘోషిస్తున్నది. మనము మారిన సాంఘిక వ్యవస్థను నిర్మిస్తున్నాము. మనకు వాంఛనీయమైన ఫలితం చేకూరాలంటే ప్రజలందరూ ఏకతాటి కృషి చేయాలి. ప్రతివాడు పొరపలను తీసుకొని పనిచేయడం అవసరమైవుండి పోవలిస్తులు, ఇతర వామపక్షాలవారు ధర్మశాస్త్రాలు ఏకరువు పెట్టడంలో కాలం వ్యర్థం చేస్తున్నారు."

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 15.

బంగారు-వెండి వేలమర్యాన్నం 1 గంటకు వరకు 1-8 ఎత్తుకొబొమ్మ పేట్రియాట్సులోపల రు 66 2-0 పెట్రాంగారు తులం 91-12-0 మామ బంగారు 90-4-0 పీతవెండి తులం 100-8 (రెడి) 163-0-0 వెండి తులం 1-1 1-11 0

పేరుశెనగ (531 పొ 1-8 ఎత్తుకోవ గిడంగుడు మెషీన్ పేట్రియాట్సులో నగర) బ్రాకు తవడుకు రు. 136-140

పేరుశనగమాన ఎత్తుకెండ్ బిలో 3% (500 పౌ.) రెడి రు. ఎండ్రధర 272-273

కొబ్బరి మాన (37½ పొవుడు గం ఏ ఎస్ ఆర్. & ఎం ఎస్. ప్రాండ్ దత్తా) క్విలాన్ రు. 35-4-9

ఆముదం

500 పౌండు గం కాయ ఒకటికి	
తిరువత్తూర్ రు	275-0-0
పరపారావుపేట్	స్థాపలేదు
పప్పుదారా (2 అందరు)	88.14-10
పామర్తకోట	95-10-5
కడ్డంగాగ	104-7-10
ఉయ్యూరు	రు 88.3-8

జగ్గయ్యపేట మార్కెటు ధరలు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 14 —

వేరుశెనగకాయ	540 పా.	95-10-0
ఆముదాలు	170 పా.	84-4 0
కందులు	248 పా.	87-0-0
జనుములు	52 మా.	29-4-0
శనగలు	52 మా.	52-4-0
మిర్చి	మ 1	7-12-0
,,	మండి	11-0-0

బొంబాయి వెండిబంగారు మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 15: నేటి మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి వండి బంగారు మార్కెట్‌లో రెడీ రేట్సు ఇలా ఉన్నవి.- వెండి (100కు) రు 160-8-0; బంగారం తులం ఒకటికి రు 89-8-0; పాపరికి గు 64-12-0.

కలకత్తారేటులు—వెండి 161-4-0; బంగారం 91-14-0; సావరిన్ 65.

రాష్ట్రాలకు ఆహార సబ్సిడీ నిలుపుదల

మంత్రి గాడ్గిల్ సమర్థన

బొంబాయి, ఏప్రిల్ 13 రాష్ట్రాలకు ఆహార సబ్సిడీలను ఆపుచేసే నిర్ణయాన్ని భారతప్రభుత్వ మంత్రి శ్రీ గాడ్గిల్ నేడు యిక్కడ సమర్థించారు

ఇక్కడ ఒక విలేకరితో మాట్లాడుతూ సంవత్సరం సందర్భమున జరిగిన సభలో ఉపన్యసిస్తూ మంత్రి ఇలా అన్నారు సబ్సిడీని ఆపుచేయకపోతే ఈ సబ్సిడీ చెల్లించడానికి గాను 90 కోట్ల రూపాయలను పన్నుల హెచ్చింపుద్వారా భారతప్రభుత్వం సేకరించాల్సి వచ్చేది ఇట్టి చర్య భారతదేశ ఆర్థికవ్యవస్థను తారుమారు చేసేది. మద్యపాన నిషేధాన్ని రద్దుచేసి అందువల్ల వచ్చిన ద్రవ్యాన్ని ఆహార ధాన్యాల ధరలు తగ్గించడానికి ఉపయోగించాలని కొందరు సూచిస్తున్నారు. కాని యిది పాపం చేసి మోక్షం సాధించినట్లు వుంటుంది.

ఇటీవల ధరలు తగ్గుచూపడం సంతోషదాయకము. చాలావరకుప్రభుత్వ విధానంవల్ల నే ధరలు తగ్గాయి. ఆహార ధాన్యాల ధరల పెరుగుదలవల్ల ప్రజలకు కలిగిన కష్టాలు యిప్పుడు మార్కెట్లలో యేర్పడిన మాంద్యములవల్ల కొంతవరకు తగ్గుతాయి. ఈమాంద్యం తమకు లాభకారి అని కొలుకు మేణా వ్యవసాయదార్లు తెలుసు కొంటారు. అప్పుడు సేకరణ ధరలు తగ్గించడానికి తగిన కారణం వుంటుంది. ఈ మాంద్యములవల్ల యేర్పడిన పరిస్థితిని ప్రభుత్వంవారు జాగ్రత్తగా కనిపెట్టి వున్నారు. ఉత్పత్తి తగ్గడానికి నిరుద్యోగం హెచ్చడానికి ప్రభుత్వం యింతమాత్రమూ అంగీకరించదు. ప్రజలు అతురత పెందరగూడదు. ఒక్కసారిగా పరిస్థితులు సంపూర్ణంగా మారుతాయని ఆశించ కూడదు. మార్పు క్రమేపీ జరిగితే ఫలితాలు శాశ్వతంగా వుంటాయని ప్రపంచచరిత్ర ఘోషిస్తున్నది. మనము మారిన సాంఘిక వ్యవస్థను నిర్మిస్తున్నాము. మనకు వాంఛనీయమైన ఫలితం చేకూరాలంటే ప్రజలందరూ ఏకతాటి కృషి చేయాలి. ప్రతివాడు పొరపలను తీసుకొని పనిచేయడం అవసరమైవుండి పోవలిస్తులు, ఇతర వామపక్షాలవారు ధర్మశాస్త్రాలు ఏకరువు పెట్టడంలో కాలం వ్యర్థం చేస్తున్నారు."

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 15.

బంగారు-వెండి వేలమర్యాన్నం 1 గంటకు వరకు 1-8 ఎత్తుకొబొమ్మ పేట్రియాట్సులోపల రు 66 2-0 పెట్రాంగారు తులం 91-12-0 మామ బంగారు 90-4-0 పీతవెండి తులం 100-8 (రెడి) 163-0-0 వెండి తులం 1-1 1-11 0

పేరుశెనగ (531 పొ 1-8 ఎత్తుకోవ గిడంగుడు మెషీన్ పేట్రియాట్సులో నగర) బ్రాకు తవడుకు రు. 136-140

పేరుశనగమాన ఎత్తుకెండ్ బిలో 3% (500 పౌ.) రెడి రు. ఎండ్రధర 272-273

కొబ్బరి మాన (37½ పొవుడు గం ఏ ఎస్ ఆర్. & ఎం ఎస్. ప్రాండ్ దత్తా) క్విలాన్ రు. 35-4-9

ఆముదం

500 పౌండు గం కాయ ఒకటికి	
తిరువత్తూర్ రు	275-0-0
పరపారావుపేట్	స్థాపలేదు
పప్పుదారా (2 అందరు)	88.14-10
పామర్తకోట	95-10-5
కడ్డంగాగ	104-7-10
ఉయ్యూరు	రు 88.3-8

జగ్గయ్యపేట మార్కెటు ధరలు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 14 —

వేరుశెనగకాయ	540 పా.	95-10-0
ఆముదాలు	170 పా.	84-4 0
కందులు	248 పా.	87-0-0
జనుములు	52 మా.	29-4-0
శనగలు	52 మా.	52-4-0
మిర్చి	మ 1	7-12-0
,,	మండి	11-0-0

బొంబాయి వెండిబంగారు మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 15: నేటి మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి వండి బంగారు మార్కెట్‌లో రెడీ రేట్సు ఇలా ఉన్నవి.- వెండి (100కు) రు 160-8-0; బంగారం తులం ఒకటికి రు 89-8-0; పాపరికి గు 64-12-0.

కలకత్తారేటులు—వెండి 161-4-0; బంగారం 91-14-0; సావరిన్ 65.

మధ్య నిషేధంవల్ల ప్రజలకు కలిగిన మేలు

మొరార్జీ దేశాయ్ ఉద్ఘాటన

బొంబాయి, ఏప్రిల్ 13 మద్యనిషేధంవల్ల కొన్ని లక్షలమంది ప్రజాపోష్యవంతులైనట్లు తమకు గట్టిగా తెలుసునని బొంబాయి హోంమంత్రి శ్ర